నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
మంగళవారం | 18 జూన్ 2024 | పేజీలు 9

## పెద్దశేష వాహనంపై ప్రసన్న వెంకటేశ్వరస్వామి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు సోమ వారం రాత్రి పెద్దశేష వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి వైకుంఠనాధుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. ఆదిశేషుడు తన పడగనీడలో స్వామి వారిని సేవిస్తూ పాన్పుగా దాస్యభక్తిని చాటుతున్నాడు. ఆదిశేషుడు శ్రీహరికి మిక్కిలి సన్నిహితుడు. రామావతారంలో లక్ష్మణుడుగా, ద్వాపరంలో బలరాముడుగా శ్రీమన్నారాయణుడికి మిక్కిలి సన్నిహితంగా ఉన్నవాడు శేషుడు. ఈయన శ్రీభూదేవి సహితుడైన శ్రీవేంకటేశ్వరుని వహిస్తూ తొలిరోజు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వాహన సేవలో డెప్యూటీ ఈవో గోవింద్ రాజన్, ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్ వాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# మేఘ అక్రమ మైనింగ్



మేఘ... పేరుకు అంతర్జాతీయ స్థాయి నిర్మాణ సంస్థ... అధికార పార్టీల అండా.. దండా అంటూ... చేసేది నాసిరకం నిర్మాణాలు... అక్రమంగా దోచుకోవడం. డివిజన్ పరిధిలో సాగుతున్న సాగరమాల ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మిస్తున్న జాతీయ రహదారికి కూడా అడ్డదారుల్లో వనరులు సేకరిస్తున్న మేఘ అక్రమాలపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే తెలంగాణలో చోటు చేసుకున్న మేఘ నిర్మిత ప్రాజెక్ట్‌ల అవకతవకల నేపథ్యంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మేఘ అక్రమ మైనింగ్, నిర్మాణం, పునరావాసంపై విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది. దాదాపు 1000 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్ట్‌కు నిర్దిష్ట ప్రణాళిక లేకుండా అడ్డదారుల్లో వనరులు సేకరిస్తుండడం విశేషం.

**గ్రామాల్లో ప్రజల ఆందోళన**
**రహదారులు ధ్వంసం**
**పట్టని అధికారులు.. బెదిరిస్తున్న గుత్తేదారు!**
**ప్రభుత్వ ఆదాయానికి గండి!**
**విచారణకు ఆదేశం?**

**గూడూరు, మేజర్‌న్యూస్:** రహదారి నిర్మాణంలో నాసిరకం మట్టి వినియోగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రహదారి నిర్మాణంలో ప్రధానమైన మట్టి, కంకర సేకరణలో అడ్డదారులు పడుతూ ప్రభుత్వ ఆదాయనికి గండి కొట్టడమే కాకుండా గ్రామీణులకు అత్యాశ చూపి నామమాత్రపు ధరలకు భూములు తీసుకుని కొల్లగొడుతున్నారు. సాదారణంగా రహదారి నిర్మాణానికి టెండరు దరఖాస్తు సమయం లోనే మట్టి, కంకర ఎక్కడ నుంచి తీసుకుంటారనేది ప్రాజెక్ట్ నివేదికలో పొందుపరుస్తారు. అయితే ఇక్కడ ఇదేమి లేకుండానే రహదారినిర్మాణం జరగుతున్న గ్రామాల్లో నిరుపేదలకు ప్రభుత్వం పంపిణీ చేసిన భూములను నామమాత్రపు ధరకు తీసుకుని అడ్డదారుల్లో తవ్వకాలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. డివిజన్ పరిధిలోని చిల్లకూరు మండలంలో 15వ నంబరు

మిగతా 2లో



# రుయాలో మంత్రి ఆకస్మిక తనిఖీలు

**అత్యవసర విభాగం, వార్డుల్లో పరిశీలన**
**రోగులకు మెరుగైన వైద్య సేవలు అందడం సంతోషం**
**వైద్యారోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్**



**తిరుపతి ఎడ్యుకేషన్ / తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** పేదల ఆసుపత్రిగా పేరుగాంచిన రుయా ఆసుపత్రిని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. వైద్యఆరోగ్య శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన అనంతరం కుటుంబ సమేతంగా సోమవారం శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ మేరకు రుయా ఆస్పత్రిలోని మొదటగా అత్యవసర విభాగం వార్డును తనిఖీ చేసి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులను అందుతున్న వైద్యం గురించి, వైద్య సేవలు అందిస్తున్న వైద్యుల గురించి, నర్సింగ్ సిబ్బంది వల్ల ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయని, మెరుగైన వైద్యం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఓపి విభాగానికి వెళ్లి ఓపి చీటీలు ఉండే దగ్గర ఏమైనా సాంకేతిక సమస్యలు కలుగుతున్నాయి. అక్కడ క్యూలోని రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు, వైద్యం కోసం అక్కడికి వచ్చిన రోగులు రుయా ఆసుపత్రి నందు మెరుగైన వైద్యం అందుతున్నదని, వారికి కావలసిన మందులు కూడా విరివిగా, అందుబాటులో ఉన్నాయని రోగులు, ప్రజలు మంత్రికి వివరించడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఇప్పుడు మాకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలకు చెందిన మందులు కూడా అందుబాటులో ఉన్నాయని రోగులు మంత్రికి తెలిపారు. అలాగే జనరల్ మెడిసిన్ విభాగంలోని ఇన్ పేషెంట్ సహాయకులను అందుతున్న వైద్యం గురించి, వార్డు లోపలికి వెళ్లి వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషెంట్లు ఉన్న సిబ్బంది, ఇక్కడ డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, చిరునవ్వుతో మమ్మల్ని పలకరించి, మెరుగైనవైద్యం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకొని సంతోషం వ్యక్తపరిచారు. అనంతరం రోగుల సహాయకులతో వార్డులో, ఆసుపత్రిలో లోటుపాట్లు గురించి అడిగి తెలుసుకున్నారు. రోగిసహాయకులు ఎండాకాలంలో నీటి సమస్య కలుగుతుందని

మిగతా 2లో

# రూ.5లకే రుచికరమైన భోజనం

**రాష్ట్రంలో ప్రప్రథమంగా చిత్తూరు నగరంలో అన్న క్యాంటీన్ పునః ప్రారంభం**
**జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చిత్తూరు పట్టణంలో అన్న క్యాంటీన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం చిత్తూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చిత్తూరు పట్టణంలోని ఐటిఐ వద్ద చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులతో కలిసి అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం



కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం చిత్తూరు పట్టణంలోను దినసరి కూలీలు, చుట్టుపక్కల ప్రాంత పరిశ్రమలలో పనిచే వారికి అనుగుణంగా రూ.5లకే ఉదయం టిఫిన్, రూ.5లకే మధ్యాహ్నం భోజనం పెట్టుటకు అన్న క్యాంటీన్ ప్రారంభినచడం చాలా సంతోషంగా ఉందని, రాష్ట్రంలోని చిత్తూరు నియోజకవర్గంలో చిత్తూరు పట్టణంలో ఎమ్మెల్యే సహకారంతో అన్న క్యాంటీన్ ప్రారంభించాడానికి ఎమ్మెల్యే ముందుకు రావడం ఎమ్మెల్యేకి అభినందనలు తెలియజేస్తున్నని,అన్న క్యాంటీన్‌ను కూలీలు అందరు ఉపయోగించు కోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ మాట్లాడుతూ పేదవాళ్ళకి భోజనం పెట్టాలన్న సంకల్పంతో ఈరోజు రాష్ట్రంలోనే చిత్తూరు పట్టణంలో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. పేదవారి ఆకలి తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల

మిగతా 2లో

# వైభవంగా పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు

**పద్మాసరోవరం తెప్పపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీరుక్మిణి సత్యభామ సమేత, శ్రీకృష్ణస్వామి**



వివరాలు 8లో

## శ్రీవారిని దర్శించుకున్న ఆరోగ్యశాఖ మంత్రి

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరుని ఏపి ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామసమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల సత్యకుమార్ మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో మోదీ వికసిత భారత్ నిర్మాణం., రాష్ట్రంలో చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ నిర్మాణానానికి చేస్తున్న కృషికి స్వామి వారి అనుగ్రహం ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా ఉండాలని ప్రార్థించానన్నారు. విశ్వగురువుగా భారత్., అభివృద్ధికి రోల్ మోడల్‌గా ఏపీ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.



# రుయాలో మంత్రి ఆకస్మిక తనిఖీలు



(మొదటిపేజీ తరువాయి)

అది మెరుగుపరిచినట్లయితే రుయా ఆసుపత్రి ప్రైవేట్ ఆస్పత్రుల కన్నా మెరుగ్గా ఉంటుందని మంత్రికి తెలిపారు. వెంటనే మంత్రి రుయా సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవిప్రభును పిలిచి నీటి సమస్య రాకుండా, రోగులకు వారి సహాయకులకు నీటిని అందుబాటులో ఉంచాలని, అందులో ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకుని వచ్చినట్లయితే, వెంటనే నీటి ఎద్దటిని, దానికి కావలసిన ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలియజేశారు. రుయా ఆసుపత్రికి రేడియాలజీ డిపార్ట్మెంట్‌ను మెరుగుపరచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మంత్రి అన్నారు. అనంతరం సూపర్నెంట్ సమావేశ మందిరంలోమంత్రి వైద్యులతో, ఎస్వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర శేఖరన్, డిప్యూటీ సూపర్నెంట్ డాక్టర్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, తిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరితో రుయా ఆసుపత్రి అభివృద్ధి గురించి చేయవలసిన పనుల గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడారు. ఎన్డీఏ ప్రభుత్వంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలు కోసం మెరుగైన వైద్యం, వైద్యులు పెను మార్పులు తీసుకొచ్చారని, ఇటు పేద రోగులకు వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు, మెరుగైన వైద్యం అందించడానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. త్వరలో రుయా ఆసుపత్రికి పేదరోగుల కొరకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించే విధముగా ముందుకు తీసుకొని వెళ్లే ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. రుయా ఆసుపత్రిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోగులకు మెరుగైన వైద్యం అందుతుందని స్వయంగా పరిశీలించి తెలుసుకున్నారు. రుయా సూపరిటెండెంట్‌కు, ఎస్వి.వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌కు, నర్సింగు, పారా మెడికల్, నాలుగవ తరగతి సిబ్బందికి పేద రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్న వారందరికీ అభినందనలు తెలిపారు. తదుపరి సమావేశంలో ఆసుపత్రికి సంబంధించిన విషయాలు అన్ని కూడా కూలంకశంగా చర్చించుకుందామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు భానుప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, నాయకులు చిట్టిబాబు యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్, అజయ్ కుమార్, జనసేన నాయకులు, రుయా ఆసుపత్రి నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది, నాలుగవ తరగతి సిబ్బంది ఎస్వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

# రూ.5లకే రుచికరమైన భోజనం

(మొదటిపేజీ తరువాయి)

హామీలు ఇచ్చిన మాట ప్రకారంగా అన్నా క్యాంటీన్లు ప్రారంభోత్సవం చేసుకోవడం, అన్నా క్యాంటీన్ ఏర్పాటు కు జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ వివిధ అధికారులందరి సహకారంతోనే ఈరోజు రాష్ట్రంలోని చిత్తూరు పట్టణంలో మొదటిగా అన్న క్యాంటీన్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇక రాబోయే రోజుల్లో చిత్తూరు పట్టణంలో అన్న క్యాంటీన్లు ప్రారంభించి చిత్తూరు పట్టణంలోని చుట్టుపక్కల ప్రాంతాల్లో దినసరి కూలీలకు ఐదు రూపాయలకే భోజనం పెట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ చాలా మంచి కార్యక్రమాన్ని ప్రారంభించడం గతంలో అన్న క్యాంటీన్లకు ఎంతో ప్రాముఖ్యత కలిగిందని మళ్లీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లో ప్రారంభించి కూలీలు కడుపు నింపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం చేసి అక్కడ ఉన్న ప్రజలకు టిఫిన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జె. అరుణ, శిక్షణ కలెక్టర్ హిమ వంశీ, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, మాజీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ హేమలత, తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మేఘ అక్రమ మైనింగ్

(మొదటిపేజీ తరువాయి)

జాతీయ రహదారి వద్ద వరగలి క్రాస్ రోడ్డు నుంచి పోర్టు రహదారి వరకు అనుసందానం చేస్తూ నిర్మాణం చేస్తున్నారు. రహదారి గుత్తేదారులైన మేఘ సంస్థ ప్రతినిధులు రహదారి నిర్మాణ పరిధిలోని దగ్గరగా ఉన్న గ్రామాలైన తిక్కవరం, కలవకొండ గ్రామాల పరిధిలో పేదల భూములను తీసుకుని అధికారుల అండదండలతో అనుమతులు పొందినట్లు తెలుస్తోంది. తిక్కవరం, కలవకొండ గ్రామాల వద్ద తీసుకున్న భూములకు రెవెన్యూ నుంచి తాత్కాలిక మైనింగ్ అనుమతులు తీసుకున్నగుత్తేదారు లబ్దిదారుల పేరుతోనే భూములు చదును పేరుతో మైనింగ్ అనుమతి పొంది ఉన్నట్లు తెల్సింది. మైనింగ్ అధికారులు పేదల భూములకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతుల్లో కేవలం రెండన్నర మీటర్ల లోతు తీసేందుకు మాత్రమే అనుమతి ఇచ్చినట్లు తెల్సింది. అయితే గుత్తేదారులు ఏడు నుంచి ఎనిమిది మీటర్ల లోతు వరకు తవ్వడంతో ప్రమాదకరంగా తయారైనట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. దీనికితోడు ఆప్రాంతం మీదుగా వెళుతున్న విద్యుత్ స్థంబాలు కూడ చుట్టూ మట్టి తవ్వేయడంతో గాలిలో వేలాడుతున్నట్లుగా మారినట్లు పేర్కొంటున్నారు. 11కెవి, 133 కెవి విద్యుత్ సరఫరా వైర్లు కావడంతో చిన్నపాటి ప్రమాదం చోటు చేసుకున్నా భారీ నస్టం సంబవించే ప్రమాదం ఉందని వాపోతున్నారు. విద్యుత్ స్థంబాల చుట్టూ తవ్వేస్తున్నా ట్రన్స్‌కో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక అలక్ష్యమా...అక్రమాలా తెలియాల్సి ఉంది. మైనింగ్ అధికారులు అనుమతి ఇచ్చామన్న పేరుతో మేఘ ప్రతినిధులతో పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానిక గండి పడుతున్నా పట్టించు కోలేదన్న ఆరోపణలు వస్తున్నాయి. తిక్కవరం, కలవకొండ గ్రామాల వద్ద మేఘ సంస్థ లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వి తరలించుకు పోయినా ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం అంతంత మాత్రమేనన్న విమర్శలు ఉన్నాయి. దీంతోపాటు భారీ వాహనాలతో మట్టి తరలించుకు పోతూ రహదారుల ధ్వంసం అవుతున్నా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. మండల ప్రధాన రహదారి సామర్థ్యం 25-30 టన్నులు అయితే 50 నుంచి 60 టన్నులు తీసుకెళుతూ రహదారులు గుల్ల చేస్తున్నారు. రహదారి సమీపంలోని గ్రామాల ప్రజల ఆందోళనతో ఆర్డీఓ పలుమార్లు తనికీలకు సిబ్బందిని పంపినా గుత్తేదారు పట్టించుకోకుండా వారిపైనే బెదిరింపులకు పాల్పడిన సంఘటనలు చోటు చేసుకోవడం విశేషం. ప్రజల ఆందోళనతో గ్రామాల వద్ద రహదారిపై దుమ్ము లేవకుండా నీళ్లు చల్లుతూ కంటి తుడుపు చర్యలతో రహదారి మరింత అధ్వాన్నంగా మారుస్తున్నారు. రహదారిపై నీళ్లు చల్లడం ద్వార రహదారిపై మరింత గుంటల మయంగా మారుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా మేఘ సంస్థ ప్రతినిధులు నీళ్లు చల్లడమే సామాజిక బాధ్యతగా తలస్తున్నట్లుగా ఉందని వాపోతున్నారు. మేఘ సంస్థకు ఉన్న వనరులతో ప్రధాన రహదారిని కనీస మరమ్మతులు చేసినా ప్రజల ఆందోళన చెందే అవకాశం ఉండదన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఆర్ అండ్‌బి అధికారులు సైతం మామూళ్ల మత్తులో పరిమితికి మించి రవాణ అవుతున్న మేఘ వాహనాలు, సిలికా లారీలను పట్టించు కోవడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రకృతి వనరులను దోచుకుంటున్న మేఘ సంస్థ సామాజిక బాధ్యతగా బావించి అయినా మండల ప్రధాన రహదారిపై గుంటల మరమ్మతులకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# బక్తి శ్రద్దలతో బక్రీద్ వేడుకలు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలం అంతటా బక్తి శ్రద్దలతో ముస్లీం సోదరులు బక్రీద్ జరుపుకొన్నారు. త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకొంటారు. ఈద్ అల్ అద్హా అని పిలిచే బక్రీద్ ముందు రోజు ముస్లింలు మరణించిన తమ కుటుంబసభ్యుల సమాధుల వద్ద వారికి ఇష్టమైన దుస్తులు, ఆహార పదార్థాలను ఉంచుతారు. ఇలా చేయడం వల్ల వారు స్వర్గం నుంచి వాటిని స్వీకరిస్తారని నమ్ముతారు. రంజాన్ లాగే బక్రీద్ పండుగను కూడా ఖుద్బా అనే ధార్మిక ప్రసంగంతో ప్రారంభిచారు అనంతరం సామూహిక ప్రార్థనలు నిర్వహించారు.

# నామ సంకీర్తనలతో సప్తగిరీశునికి ఘన నిరాజనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నామసంకీర్తనల గానాలపనతో కళాకారులు సప్తగిరీశునికి ఘన నిరాజనాలు అందించారు. మనోవికాస్, అన్నమాచార్యప్రాజెక్టు కళాకారుల సంయుక్త ఆధ్వర్యంలో యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలోని ఆడిటోరియంలో ఏడు రోజుల పాటు తలపెట్టిన నిరంత సప్తగిరి సంగీత సప్తాహం సోమవారంతో రెండవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రం, రాష్టేతర ప్రాంతాలు నుంచి విచ్చేసిన ప్రముఖ సంగీత కళాకారులు తమ దైన శైలిలలో భక్తి నామ సంకీర్తలను అలపించి ప్రేక్షకుల హృదయాలను రంజింపజేశారు. ఈమేరకు తొలిత హైదరాబాద్ కు చెందిన జొన్నలగడ శ్రీరాం బృందం, తిరుపతికి చెందిన కొమాండూరి వెంకటకృష్ణ బృందం, వై. పరమేశ్వరయ్య విజయవాడకు చెందిన వేమూరి వేంకట విశ్వనాథశాస్త్రి సుమధురంగా సంకీర్తనలను గానం చేసి శ్రోతులను అలరింపజేశారు. తర్వాత గురజాగ మధుసూధనరావు, మురళీకృష్ణ, పి.శైలజ, చల్లా ప్రభావతి, కొమాండూరి శేషాద్రి బృందాలు ప్రదర్శించిన గాత్ర కచేరీలు సభికులను ఆకట్టుకున్నాయి. తమిళనాడు తిరువణైక్కవల్ కళాకారులు, చెన్నైకి చెందిన జ్ఞానసురభి మ్యూజిక్ అకాడమీ కళాకారులు, రాజమండ్రికి చెందిన సత్యనారాయణ బృందం సంప్రదాయ నామ సంకీర్తనామృతంతో ఆధ్యాత్మికతను రేకెత్తించారు. ప్రదర్శనలతో ఆకట్టుకున్న కళాబృందాలను నిర్వాహకుడు పున్నమరాజు మురళీ కృష్ణ పాల్గొన్నారు.



# నియంత పాలనతో జగన్ ఓటమిపాలు

**మాజీ ఎమ్మెల్సీ రామచంద్రయ్య**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి నియంత పాలనతో ఓటమి పాలయ్యారని టిడిపి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రయ్య విమర్శించారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో జగన్ చేసిన అవినీతి అక్రమాలపై విచారణ కమిటీని కూటమి ప్రభుత్వం నియమిస్తే నిజాలు వెలుగులోకి వస్తాయన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను ఇష్టానుసారంగా మార్చి వేశారని, చరిత్రలో మిగిలి పోయేలా అవినీతి అక్రమాలు జగన్ ప్రభుత్వ హాయంలోనే జరిగాయన్నారు. తాను శ్రీవారి భక్తుడిగా దర్శనం కోసం వెళ్తుంటానని, తిరుమలలో సాంప్రదాయాలు, నడవడిక అన్నీ తెలిసిన నాకు వైసిపి హాయంలో జరిగిన పరిపాలనలో తిరుమల సాంప్రదాయాలను పక్కనపెట్టి శ్రీవారి సొమ్మును అడ్డదారుల్లో దోచుకున్నారన్నారు. కుల దురహంకారంతో జగన్ మోహన్ రెడ్డి తన సామాజిక వర్గానికి చెందిన వారికి పదవులు కట్టబెట్టడంతో ఆయన దోపిడీ మొదలైందన్నారు. రాష్ట్ర ప్రజలందరినీ సమానంగానే చూస్తూ సంక్షేమ పథకాలు ఇస్తున్నాననే ముసుగును ప్రజలు గుర్తించి తమ ఓటుతో ఇంటికి సాగనంపారన్నారు.

వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలోనే వివాదాస్పద అధికారిగా పేరు తెచ్చుకున్న ధర్మారెడ్డిని జగన్మోహన్ రెడ్డి మళ్ళీ తిరుమలకు పిలిపించి తన బాబాయి వైవి.సుబ్బారెడ్డిని చైర్మన్గా నియమించు కొని, అటు తరువాత తిరుపతి మాజీ శాసన సభ్యులు భూమన కరుణాకర్ రెడ్డిని చైర్మన్గా నియ మించుకుని తిరుమల శ్రీవారి సొమ్మును అక్రమ మార్గాలలో దోచుకున్నారన్నారు. నూతనంగా నియ మితులైన ఈఓ శ్యామలరావు టీటీడీలో జరిగిన అవినీతిపై విభాగాల వారీగా విచారిస్తే మరిన్ని అక్రమాలు బయటికి వస్తాయన్నారు. ఈ సమావేశంలో అటవీ శాఖ మాజీ డైరెక్టర్ నైనారు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మైనారిటీలకు ఎమ్మెల్యే బక్రీద్ శుభాకాంక్షలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** బక్రీద్ పండుగ సందర్భంగా పలమనేరు నియోజకవర్గం మైనారిటీ సోదరులకు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పలువురు మైనారిటీ సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పండుగ ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని చాలామంది మైనారిటీ సోదరులు పార్టీ కార్యాలయానికి విచ్చేసి ఆయన్నుచాంద్ బాషా,జిలాని,మా భాష,ఖా జా, అమానుల్లా,అఫ్రోచ్, తదితరులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎమ్మెల్యే మురళీమోహన్‌కు సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సూచనల మేరకు పూతలపట్టు గురుకుల పాఠశాలలో విద్యార్థులకు హాస్టల్ సీట్లు హాస్టల్లో వసతిగృహం కల్పించాలని కోరడంతో పూతలపట్టు ఎమ్మెల్యే స్పందించి డిసి ఓకి ఫోన్ చేసి వెంటనే వాళ్లకు సీట్లు కేటాయించాలని ఆదేశించారు. అనంతరం దుశ్శాలువాలతో పుష్పగుచ్ఛంతో ఆయనను చిత్తూరు రోడ్లు భవనాల శాఖ కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, సాలి రాజా, యల్లసిరి అశోక్, తిరకాల హరి గౌడ్‌లు పాల్గొన్న వారిలో ఉన్నారు.



## గిరిజన సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేయండి!

### -మంత్రికి ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడు అక్కులప్ప విజ్ఞప్తి

**తిరుపతి (అర్బన్), మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ఆదివాసి గిరిజన ప్రజల సంక్షేమం అలాగే అభివృద్ధి కోసం కృషి చేయాలని రాష్ట్ర గిరిజన మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్, ట్రైబల్ ప్రజా సమైక్య జాతీయ అధ్యక్షుడు కే. అక్కులప్ప నాయక్ విజ్ఞప్తి చేశారు. వెలగపూడి సచివాలయంలో సోమవారం మంత్రిగా బాధ్యతలు తీసుకున్న గుమ్మడి సంధ్యారాణి హక్కుల ఫెడరేషన్ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిశారు. గజమాల, బొకేతో ఘనంగా సత్కరించారు. అనంతరం అక్కులప్ప నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అనేక గిరిజన తండాలలో మెరుగైన విద్య వైద్యం సౌకర్యాలు కల్పించాలని అలాగే విద్యార్థులకు సంక్షేమ హాస్టల్ నందు మెరుగైన పౌష్టికాహారం అందించాలని తెలిపారు దీంతో పాటు సంక్షేమ హాస్టల్లో గిరిజన పాఠశాలల్లో టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. దీనికి స్పందించిన మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక అవినీతి అక్రమాలకు పాల్పడి సంక్షేమం అభివృద్ధిని గాలికి వదిలేసిందని మండిపడ్డారు అయితే తమ టిడిపి ప్రభుత్వం అలాంటి చర్యలకు పాల్పడకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళుతున్నారని అన్నారు. ఒక గిరిజన మహిళకు ఇంత గొప్ప మంత్రి పదవి ఇచ్చి గౌరవించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు తమ గిరిజన సామాజిక వర్గం తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ తరఫున వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.



## వైసీపీ మండల కన్వీనర్ ఇంటిపై టీడీపీ నేతలు దాడి

### వైసీపీ నాయకుల వాహనాలు ధ్వంసం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ పార్టీ మండలకన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి ఇంటిపై టీడీపీ మూకలు వారు దాడిచేసిన సంఘటన పెనుమూరులో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసుల ఫిర్యాదు, బాధితుని కథనం మేరకు ఆదివారం అర్ధరాత్రి సమయంలో పెనుమూరుకి చెందిన సుబ్రహ్మణ్యంరెడ్డి కుమారుడు అనంత్ కుమార్ రెడ్డి తమ పై దౌర్జన్యానికి పాల్పడుతూ ఇష్టానుసారంగా గొడవ పడుతూ ఇంటికివచ్చి, ఇంటి ముందు నిలిపిఉన్న కారుఅద్దాలు ధ్వంసం చేశారు అదేవిధంగా పక్కనేఉన్న మాజీ ఏఎంసీ ఛైర్మన్ కమలాకరరెడ్డి కారు ను నంబరుప్లేటును ధ్వంసం చేశారు. అదేవిధంగా ఫోనుచేసి,బయటకి రమ్మని దౌర్జన్యాన్ని పాల్పడుతూ మా కుటుంబీకులను భయందూలనకు గురిచేసాడు. దీంతో నేను బయటకువచ్చి చూడగా అనంతకుమార్ రెడ్డితో పాటు పెనుమూరుకే చెందిన హేమాద్రినాయుడు కుమారుడు ప్రదీప్, కె బాబు కుమారుడు రాజేష్ లు ఉన్నారు.ఈ అనంతకుమార్ రెడ్డి నా దగ్గరకి వచ్చి నిన్ను ప్రాణాలతో పెట్టనని, నిన్ను తొందరలోనే చంపేస్తామని బెదిరించారు, దీంతో సోమవారం ఉదయం పెనుమూరు పోలీసులకు ఫిర్యాదులో ఈ టిడిపి నాయకులతో మా కుటుంబానికి ప్రాణహాని ఉందని మా కుటుంబంపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారు టిడిపి నాయకులపై చట్ట రీత్యాచార్యులు తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి పెనుమూరు ఎస్ఐకి ఫిర్యాదు చేశారు.



## జిల్లాలో భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

**ముస్లింల సామూహిక ప్రార్థనలతో కిక్కిరిసిన ఈద్గా దర్గాలు**

**దాన ధర్మాలతో సేవా నిరతిని చాటుకోవాలి**

**సామూహిక ప్రార్థనలో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టీడీపీ నేతలు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** త్యాగానికి ప్రతీకగా నిలిచిన బక్రీద్ పండుగ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ముస్లింలు సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లాలోని శ్రీకాళహస్తి, రేణిగుంట, ఏర్పేడు, వెంకటగిరి, గూడూరు నాయుడుపేట, సూళ్లూరుపేట, నగరి, పుత్తూరు, చంద్రగిరి పాకాల వంటి ప్రాంతాలలో బక్రీడ్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని జిల్లాలోని ఈద్గా, దర్గాలతో పాటు మస్జీట్లలో సామూహిక ప్రార్థనలకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకే ముస్లిం సోదరులు ఈద్గా, దర్గాలకు చేరుకొని ఒకరికొకరు అలింగనంతో బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలు, ముతవల్లిలు ఆధ్వర్యంలో సమాజ్ చేపట్టారు. దానధర్మాలు చేసి తమ సేవా భావాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులు, బందుమిత్రులతో కలిసి విందు భోజనాలు స్వీకరించి ఆనందోత్సాహలతో గడిపారు. ఇందులో భాగంగా తిరుపతిలోని ఎస్వీయూనివర్సిటీ సమీపంలో నున్న ఈద్గా మైదానంలో బక్రీద్ ప్రార్థనలకు అవసరమైన ఏర్పాట్లును చేపట్టారు. బక్రీద్ పర్వదినం ఉదయం 8.30 గంటలకే ముస్లిం సోదరులు ఈద్గా మైదానం చేసుకుని సామూహిక ప్రార్థనలలో పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దలు, ముతవల్లిలు ఆధ్వర్యంలో బక్రీద్ నమాజ్ చేపట్టారు. వేలాది మంది ముస్లిం సోదరులు సామూహ ప్రార్థనలలో పాల్గొని తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. బక్రీద్ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ ఎస్వీ యూనివర్సిటీ ఈద్గా మైదానంకు చేరుకొని ముస్లింల పెద్దతలను కలసి నమాజ్‌లో పాల్గొని ముస్లింలను అప్రాయతగా పలకరించి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఆప్యాయతతో బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ అసూయ, ద్వేషం వీడి త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలన్నారు. ముస్లీంలు జరుపుకునే ముఖ్యమైన పండగల్లో బక్రీద్ ఒకటని చెప్పారు. త్యాగగుణంతోపాటు దాన గుణాన్ని చాటే బక్రీద్ సారాంశాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. ముస్లీంల సమస్యలను ఒక సోదరుడుగా పరిష్కరిస్తాని ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఈద్గా స్థల వివాదాన్ని పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని ఆయన మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీసెల్ కార్యనిర్వహక కార్యదర్శి మహబూబ్ బాషా, అలీ ఖాన్, షేక్ అర్షద్, రఫీ, హరూన్, ఖాజా మోహిద్దీన్, ముస్లీం జేఏసి ఛైర్మన్ ముర్తూజ, సింగంశెట్టి సుబ్బ రామయ్య, శంకర్ నారాయణ, ఖాజీ సయ్యద్ షఫీ అహమద్ ఖాదరి, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు. ఎస్.బాబు, ఇమామ్, మహ్మద్ రఫీ, వివిధ మసీదుల ముతవల్లిలు, మాలిక్, బాంద్ భాషా, ఇస్మాయిల్, రఫీ హిందూస్థానీ, మౌలా, అన్సర్భషా, బషీర్, ముస్లిం జేఏసీ చైర్మన్ ముర్తుజా, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి ఇద్దరు ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అమర్నాథరెడ్డిని ఆదివారం పలువురు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్‌లు సైతం ఇక్కడికి విచ్చేసి మర్యాదపూర్వకంగా ఆయన్ను కలసి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ వైద్యాధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు,రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఆర్.ఎం.పీ డాక్టర్ల అసోసియేషన్, అంగన్వాడి సంఘ నాయకురాళ్లు, వికలాంగ సంఘ నాయకులు, పలువురు పోలీసులతో పాటు తెలుగుదేశం పార్టీ చంద్రగిరి ఎమ్మెల్యేలు పులివర్తినాని, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, కోదండయాదవ్, ఆర్ వి బాలాజీ, జనసేన నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



## విద్యార్థులలో తెలుగు భాషపై మక్కువ కల్పిద్దాం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లో మాతృభాష తెలుగు పట్ల అభిరుచి, అసక్తి, మక్కువ కలిగించేలా తరగతి గదిలో పాఠ్య బోధన సాగాలని తెలుగు భాషోద్యమ సమితి కార్యదర్శి నాదెండ్ల శ్రీమన్నారాయణ తెలిపారు. సోమవారం మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ సమావేశ మందిరంలో తిరుపతి జిల్లా తెలుగు ఉపాధ్యయ బృందం ఆధ్వర్యంలో పదవ తరగతి పాఠ్య ప్రణాళికలు, నూతన తెలుగు పాఠ్య పుస్తకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా విషయం నిపుణులు డాక్టర్ నెమిలేటి కిట్టన్న, గోవిందయ్య. యువశ్రీ మురళిలు పాఠాలు ఇతివృత్తాలు, పాఠ్య బోధన, వ్యాకరణాంశాలు, దిన చర్య, పరీక్షలపై తెలుగు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భగా కొత్తగా రూపొందించిన పాఠ్య ప్రణాళికలు, దినచర్య, తెలుగు మార్గదర్శిలను హాజరైన ఉపాధ్యాయులకు అందించారు. ఈ కార్యక్రమంలో మెక్ మై బేబీ జీనియస్ స్కూల్ భాస్కర్ రాజు, జయరాం, ఏడుకొండలు, గురుదేవ్, మూర్తి, శేషగిరిరావు, నరేష్, శరవణ, జ్ఞానప్రసూన, కృష్ణయ్య, రాజేంద్ర పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ముస్లింలు పవిత్రంగా బక్రీద్ పండుగను భక్తి శ్రద్దల మధ్య బక్రీద్ పండుగ వేడుకలను సోమవారం పెనుమూరు మండలంలోని నూరాని మజీద్ ముస్లిం సోదరులు నిర్వహించారు.బక్రీ-ఈద్ అనేది ముస్లిం సమాజం ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే వార్షిక పండుగ, దీనిని ' త్యాగం యొక్క పండుగ ' అని కూడా పిలుస్తారు. ఈ పండుగ ప్రవక్త ఇబ్రహీం తన కుమారుని త్యాగం జ్ఞాపకార్థంగా,పవిత్ర నగరమైన మక్కాకు హజ్ యాత్ర ముగింపును సూచిస్తుంది. ఈ పండుగ ఈద్ అల్-అధా ప్రవక్త ఇబ్రహీం (అబ్రహం) యొక్క కథను సూచిస్తుంది అతని ప్రియమైన కుమారుడు ఇస్మాయిల్‌ని త్యాగం చేయడం ద్వారా అతని విశ్వాసం యొక్క పరీక్ష కథను జ్ఞాపకం చేస్తుంది. పండుగ సమయంలో ఒక జంతువును బలివ్వడం ద్వారా ముస్లింలు అల్లాహ్ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ పండుగ ద్వారా, ఇది త్యాగం, దాతృత్వం, కరుణను సూచిస్తుంది సంఘంలో స్నేహితులతో బంధాలను బలపరుస్తుంది. ఈ ఇస్లామిక్ పండుగ సమయంలో మేక, గొర్రెలను బలి ఇవ్వడం సాధారణంగా మూడు భాగాలుగా జరుగుతుంది. అందులో ఒకభాగం కుటుంబ సభ్యుల కోసం, మరొక భాగం స్నేహితులు, పొరుగువారు, బంధువుల కోసం ఉంచబడుతుంది. మిగిలినది పేదలకు విరాళంగా ఇవ్వబడుతుంది. దీంతో ముస్లిం సోదరులు ఉదయం నుండి అల్లా రసూల్ ప్రార్థన చేపట్టి అనంతరం పెను మూరు నూరాని మజీద్ నుండి ఐక్యమత్యంతో ముస్లిం సోదరులు మత గురువులు పెద్దలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఈద్గా వద్దకు ప్రయాణమై ఇక్కడ ప్రత్యేక ప్రార్థనలు నమాజులు చేపట్టారు. అనంతరం ఒకరికి ఒకరు అవలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు నూరాని మజీద్ ముత్తవల్లి రఫీ, ఇమామ్ ఇక్రమ్, మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.





# ఈద్గాలను సందర్శించిన తిరుపతి ఎస్పీ

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** సోమవారం ఉదయం బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తిరుపతి ఈద్గా, రేణిగుంట ఈద్గాలను సందర్శించి, క్షేత్రస్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేసి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయాలని బందోబస్తు సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. మరొకసారి జిల్లాలోని ముస్లింలకు, ముస్లిం అధికారులకు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులులకు ఎస్పీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కులశేఖర్ శాంతిభద్రతలు, డీఎస్పీలు వెంకటాద్రి ఎస్బి, భవ్య కిషోర్ రేణిగుంట, సిఐలు శ్రీనివాసులు ఎస్బి, మురళీమోహన్రావు ఎస్వీ యూనివర్సిటీ, మల్లికార్జున రేణిగుంట అర్బన్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల చుట్టూ వివిధ శాఖల అధికారులు !

**– ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇది సంగతి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది కొన్నిచోట్ల అప్పుడే ఎమ్మెల్యేల చుట్టూ పోలీస్, రెవెన్యూ అధికారులు తిరుగు తున్నారు. ముఖ్యంగా ఎస్సై, సీఐ. డి.ఎస్.పి కుర్చీలను దక్కించుకునేందుకు



పలువురు తీవ్రంగా ప్రయ త్నాలు సాగిస్తున్నారు. ఎమ్మెల్యే, వారి బంధువుల సహకారం, ఎమ్మెల్యేలకు దగ్గరగా ఉన్న వారి ద్వారా ఎలాగైనా పోస్టింగ్లు పొందేందుకు ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పోలీసు, రెవెన్యూ అధికారులు పోస్టింగులు పొందేందుకు శత విధాల ప్రయ త్నిస్తున్నారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు కొందరు. నిజాయితీగా పని చేసే అధికారు లను నియమించుకునే విషయంపై దృష్టి సారించాలని తెలుస్తోంది. కొన్నిచోట్ల ఒక్కో పోస్టుకు ఒక రేటు పలుకుతోందని ప్రచారం సాగుతోంది ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో పారదర్శకత ఉండేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉమ్మడి కూటమి నేతల ద్వారా ఎమ్మెల్యేలకు సిఫార్సు చేయించుకుని కుర్చీలో కూర్చోడానికి మరికొందరు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు అదేవిధంగా అధినేత అడుగుజాడల్లోనే ఉండేందుకు నిజాయితీగా పాలనలో మంచి పేరు తెచ్చే వారిని గుర్తించి నియమించుకునే పనుల్లో ఉన్నారు. ఎమ్మెల్యేలుగా పదవి స్వీకరణ అనంతరం అధికారు లు నియామకంపై ప్రయత్నాలు కొనసాగుతాయని చర్చించుకుంటూ ఉన్నారు కీలకమైన పోస్టులకు రికమండేషన్ కొరకు చర్చలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తున్నది.

# మంత్రి సత్యకుమార్కి ఘన సన్మానం

**తిరుపతి రెవెన్యూ, మేజర్న్యూస్:** శ్రీవారి దర్శనం అనంతరం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తిరుపతికి విచ్చేసారు ఈ సందర్భంగా ఆయనను మెడికల్ ల్యాబ్ టెక్నిషన్స్ అసోసియేషన్ అధ్యక్షులు వినయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి హరి మర్యాదపూర్వకంగా కలిసి దూశాలువాతో సత్కరించి ముందుగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ల్యాబ్ టెక్నిషన్స్ గురించి తెలియజేస్తూ తమకంటూ ప్రత్యేక స్థానాన్ని ఇవ్వాలని సరైన గుర్తింపు ఇవ్వాలని పారామెడికల్ కోర్సులు చేసిన వారందరు రిజిస్ట్రేషన్ కొరకు రాష్ట్రం నలుమూలల నుంచి విజయవాడ నందు ఉన్న పారామెడికల్ బోర్డును ఆశ్రయిస్తుంటారని అయితే అక్కడ అనేక సమస్యలు ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించాలని కోరారు. దీనిపై రాష్ట్ర మంత్రి స్పందించి మరల వాటిపై చర్చించి త్వరలోనే పరిష్కరిద్దాం అని హామీ ఇచ్చి ల్యాబ్ టెక్నిషన్స్ కి కూడా అసోసియేషన్ ఉండటంతో సంతోషం వ్యక్తం చేశారు.



# త్వరలో అన్నక్యాంటీన్లు ప్రారంభిస్తాం

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** నగరంలోని నాలుగు అన్న క్యాంటీన్లను త్వరలో తిరిగి ప్రారంభిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నా క్యాంటీన్లను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం త్వరలో ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం స్విమ్స్ ఎదరుగా ఉన్న అన్నా క్యాంటీన్ ను ఎమ్మెల్యే ఆరణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న క్యాంటీన్లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుకులు ఆక్రమించుని వ్యాపారం చేస్తూ పేదల పొట్ట కొట్టారని ఆయన విమర్శించారు. అన్న క్యాంటిన్ స్థలంలో ప్రైవేట్ హెూటల్ నిర్వహిస్తుండటమే కాకుండా నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్ స్థలాన్ని కబ్జా చేసి హెూటల్ నడస్తుండటాన్ని గుర్తించారు. అన్నా క్యాంటీన్లను వెంటనే ఖాళీ చేయాలని లేకుంటే అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. పేదలకు నాణ్యమైన ఆహారం తక్కువ ధరకు అన్న క్యాంటీన్ల ద్వారా అందించిన ఘనత చంద్రబాబు నాయుడుదని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గత ఐదేళ్ళలో పేదల పొట్ట కొట్టిందని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ విమర్శంచారు. త్వరలో పేదలకు నాణ్యమైన ఆహారం అందుబాటులోకి వస్తుందని ఆమె తెలిపారు. టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు వ్యతిరేకంగా అన్నా క్యాంటీన్లను మూసేశారని ఆయన విమర్శించారు. చంద్రబాబు నాయుడు మొదటి ఐదు సంతకాల్లో



అన్నాక్యాంటీన్ల పునరుద్ధరణ ఒకటి కావడం చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని నిరూపించిందన్నారు. ఈ కార్యక్రమంలో మబ్బు దేవనారాయణ రెడ్డి, పొలకల మల్లిఖార్జున్, మహేష్ యాదవ్, రాజారెడ్డి, ముక్కు సత్యవంతుడు, భరణి యాదవ్, సింగంశెట్టి సుబ్బరామయ్య మన్యం శ్రీనివాసులు పాల్గొన్నారు.



# జిల్లాలో పదోన్నతులు పొందిన ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు

**- అభినందించిన జిల్లా ఎస్పీ . హర్షవర్ధన్ రాజు**

**తిరుపతి క్రైమ్ మేజర్న్యూస్ :** జిల్లా పోలీస్ శాఖలో ఇటీవల పదోన్నతులు పొందిన ఒక ఏఎస్ఐ ఐదుగురు హెడ్ కానిస్టేబుళ్లను స్థానిక కంట్రోల్ రూమ్ సమావేశ మందిరం నందు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అభినందించి, పెరిగిన బాధ్యతలను నూతన ఉత్సాహంతో మరింత సమర్థవంతంగా, క్రమశిక్షణతో నిర్వర్తించాలని సూచించారు.అనంతరం జిల్లా ఎస్పీ ఒక ఏఎస్ఐ, ఐదు మంది హెడ్ కానిస్టేబుల్ లకు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.1. సాంబయ్య, ఏఎస్ఐ, ఈస్ట్.2. పి. రామలింగ నాయుడు, హెచ్ సి, ఎర్ర వారి పాలెం. 3. బి. గంగరాజు, హెచ్ సి, పోలీస్ కంట్రోల్ రూమ్. 4. డి. మునిరత్నం, హెచ్సి, గాజులమండ్యం. 5. ఎస్. హరిహరన్, హెచ్ సి, రేణిగుంట. 6. టి. సురేష్ రెడ్డి, హెచ్ సి, సిసిఎస్ తిరుమల. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకట్రావు పరిపాలన, డీఎస్పీలు వెంకటాద్రి ఎస్బి, రవి మనోహరాచారి తిరుపతి, ఏవన్ క్లర్క్ మహేష్ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా వేంకటేశ్వరుని

# బ్రహ్మోత్సవాలు

**గూడూరురూరల్ మేజర్న్యూస్ :** పట్టణంలోని రాజా వీధిలో ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గూడూరు శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవార్లకు విశేషాలం కరణ ఏర్పాటు చేశారు. ధ్వజస్తంభానికి అభిషేకం పూజలు నిర్వహించి గరుడ చిత్రపటాన్ని ఎగురవేసి ధ్వజారోహణ కార్యక్రమాన్ని అర్చకులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భక్తులకు కోడి ముద్ద ప్రసాదాన్ని అందించారు.





# ఆక్రమణ కోరల్లో పాలారు నది!

## - కుషించుకుపోతున్న పరివాహక ప్రాంతం

మండల కేంద్రానికి ఆనుకొని ప్రవహిస్తున్న పాలారు నది ఆక్రమణదారుల చేతిలో దురాక్రమణకు గురవుతుంది. పాలారు నది పరివాహక ప్రాంతానికి ఇరువైపులా ఉన్న కొంతమంది రైతులు ఆక్రమించుకోవడం తో నీరు ప్రవహించే ప్రాంతం రోజురోజుకు కుచించుకు పోతుంది. ఇటీవల ఓ వ్యక్తి పాలరు బ్రిడ్జి పక్కన ఉన్న చెక్ డాం వద్ద తన స్థలంలో ఒక షెడ్డును ఏర్పాటు చేసుకొని పాలారు నదిలోకి మట్టిని తోలి రీవిట్మెంట్ కట్టి ఆక్రమించుకున్నాడు. అంతే కాకుండా పాత ఆర్ అండ్ బి రోడ్డును కూడా తన స్థలంలోకి కలుపుకున్నాడు. మరోవైపు కొంతమంది పాత ఆర్ అండ్ బి రోడ్డును ఆక్రమించుకొని ఏకంగా భవనాలే నిర్మించేశారు. దీంతో పాలారు నదిలోకి ప్రవేశించడానికి ఉన్న దారి కూడా పూర్తిగా మూసుకుపోయింది. ఈ ఆక్రమణలు ఆర్ అండ్ బి, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు కనిపించకపోవడం అగమ్య గోచరంగా ఉంది అని లేదా మనకెందుకు లే అంటూ ఊరక ఉన్నారా అని స్థానికులు అంటున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలారు పై నిర్మిస్తున్న ఆక్రమణలను తొలగించాలని పరివాహ ప్రాంతాన్ని కాపాడాలని కోరుతున్నారు.

**– శాంతిపురం మేజర్న్యూస్**



## తిరుమలకుచేరుకున్న సినీ దర్శకుడు త్రివిక్రమ్



**తిరుమల, మేజర్‌న్యూస్:** మాటల మాంత్రికుడు, సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ శ్రీవారి దర్శనార్థం తిరుమలకు చేరుకున్నారు. శ్రీవారి మెట్టు కాలిబాట గుండా నడుచుకుంటూ తిరుమలకు చేరుకున్నారు. రాత్రి తిరుమలలో బస చేయనున్నారు. రేపు ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకోనున్నారు. పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో గెలిచి, డిప్యూటీ సీఎం అయ్యాక మొదటి సారి త్రివిక్రమ్ తిరుమలకు రావడం విశేషం. తన మిత్రుడు అఖండ ఘన విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో త్రివిక్రమ్ తిరుమలకు వచ్చారని కొందరి వాదన.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యం లో దాదాపుగా నాలుగు నెలలు ఎన్నికల విధుల్లో నిమగ్నం అయిన జిల్లా యంత్రాంగం ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ఈ నెల 18 న మంగళ వారం చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు,ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరి గా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మండల తహసిల్దార్ ఎంపీడీఓ,మున్సిపల్ కార్యాలయాలలో సంబంధిత అధికారులు విధి గా పాల్గొనాలని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## వెండి ఉయ్యాల బహూకరణ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** అప్పలాయగుంట శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామివారికి 4 లక్షల విలువైన వెండి ఉయ్యాలను బహుకరించారు. ఈ మేరకు సోమవారం తిరుపతికి చెందిన దాత హేమంత్ ఆలయం డిప్యూటీ ఈవో గోవింద రాజన్ కు అందజేశారు. దాత అందజేసిన వెండి ఉయ్యాలను స్వామి వారి ఏకాంత సేవకు వినియోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఎమ్మెల్యే బొజ్జల బక్రీద్ శుభాకాంక్షలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ముస్లింలకు ఎంతో పవిత్రమైన పండుగ బక్రీద్ పండగ ఈ సందర్భంగా ఈద్ ముబారక్ చెప్పడానికి. ఈదుల గుంట ఈద్గా గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన ఉన్న ఈద్గాకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వెళ్లి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకి ఈద్గా కమిటీ ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యేని సాదరంగా ఆహ్వానించి ముస్లిం సంప్రదాయ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మానాన్న పాలన ముస్లింలకు అందిస్తానని. గత ఐదేళ్లలో ముస్లిమ్స్ అభివృద్ధి కుంటిబడిందని రాబోయే 6 నెలల్లో ఈద్గా మరమ్మతులు చేసి అభివృద్ధి చేయిస్తానని తెలిపారు. ముస్లిం వార్డులో భారీగా మెజారిటీ ఓట్లు వేసినందుకు శిరస్వంచి ధన్యవాదాలు చెబుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, జామియా మసీద్ ముత్తవల్లి, అక్రమ భాయ్, అంజద్ బాషా, మునిరజ నాయుడు, మైనార్టీ నాయకులు రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షఫీ, జిలాని బాష,ఖాదర్ బాషా, మస్తాన్, కరీం, ఖలీల్ బాషా, బషీర్, అస్మత్, సి ఎస్ మస్తాన్, కరీం,ఖాదర్ వల్లి, ఫ్రూట్ మీర్జా, తహలీల్, ఆరిఫ్, ముజీబ, సాజిత్, మీర్జా తదితర నాయకులు పాల్గొన్నారు.





# పట్టణ ప్రజలకు రెండు పూటల నీళ్లు

**- డిఇ గైర్హాజర్‌పై ఆగ్రహం - నిధుల స్వాహాపై విచారణ**

**- ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**



**గూడూరు, మేజర్‌న్యూస్:** పురపాలక సంఘం పరిధిలో రెండు పూటలా మంచినీళ్లు అందించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం గూడూరు పట్టణానికి మంచి నీటి సరఫరా అందించే వాటర్ వర్క్స్ కేంద్రాన్ని పరిశీలించారు. నీటి సరఫరాపై మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుతో చర్చించారు. ఈ సందర్భంగా గత పాలకుల నిర్లక్ష్యం, అవినీతిపై నిశితంగా విమర్శించారు. నీటి సరఫరా కేంద్రం వద్ద పరిస్థితులను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో బోర్లు, మోటార్లు మరమ్మతులకు గురైనా పట్టించుకోకపోవడం, చేసినట్లు నమోదు చేసుకుని అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపించారు. గతం తవ్వుకునేది లేదని పట్టణ ప్రజలకు మెరుగైన తాగు నీటి సరఫరాకు ఎంత వరకు చేయగలమో అంత వరకు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పురపపాలక సంఘం డిఇ రాక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెమో ఇవ్వడంతోపాటు సరెండర్ చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. పురపాలక సంఘంలో ఇప్పటి వరకు పనులు చేయకుండానే కోట్లది రూపాయలు బిల్లులు చేసుకుని అక్రమంగా స్వాహా చేశారని దీనిపై సగమగ్ర విచారణకు ఆదేశించి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పట్టణంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, ఇలా అన్ని మౌలిక వసతుల కల్పనకు ప్రత్యే కమిటీలు వేసి ప్రతి వారం సమీక్ష నిర్వహించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలు సిద్ద చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం గాంధీనగర్ సమీపంలో ఉన్న టిడ్కో గృహాల సముదాయం వద్ద శానిటేషన్ నీటి సరఫరాను పరిశీలించారు. స్థానికులు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రధాన వాటర్ సప్లై కేంద్రాన్ని పరిశీలించామని కొంత స్థలం ఆక్రమణలకు గురైందని వెంటనే వాటిని తొలగిస్తామని అలాగే గత ప్రభుత్వంలో నీటి సరఫరాను అస్తవ్యస్తం చేశారని అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నీటి సరఫరా పునరుద్ధరిస్తామని అన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో మంజూరు చేసిన టిడ్కో గృహాలకు వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రంగులు మార్చడం అమానుషమని వెంటనే లబ్ధిదారులు కోరిన రంగులు వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, శివకుమార్, మస్తాన్‌నాయుడు, పీట్టి నాగరాజు, రహీం, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఆక్రమించిన అన్న క్యాంటీన్ భవనాలను తక్షణం ఖాళీ చేయాలి

**- నామినేటెడ్ పదవులకు వైకాపా నాయకులు రాజీనామా చేయాలి**
**- టీడీపీ నాయకుల డిమాండ్**



సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** 2019 సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం గెలవడంతో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అప్పటి వరకు నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ భవనాలను వైసీపీ నాయకులు ఆక్రమించారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్యేలు, పేదల కడుపు నింపుతున్న అన్నా క్యాంటీన్లను మూసేసి, పేదల కడుపు కొట్టి, పెత్తందారులకు ఈ క్యాంటీన్లు భవనాలను అప్పగించారని.వైసీపీ నాయకులకు ఈ క్యాంటీన్ భవనాలు అప్పగించడంతో వారు సొంతంగా హొటల్లు, టి అంగళ్ళు, జిరాక్స్ షాపులు, కిరణ షాప్, నిర్వహించుకుంటున్నారు. కొన్నిచోట్ల అయితే దీనిని సచివాలయ భవనాలు కూడా వినియోగించుకుంటున్నారు. పేదలు కడుపుకొట్టారు. ఇప్పుడు మళ్లీ అన్న క్యాంటీన్ ప్రారంభించడానికి చంద్రబాబు నాయుడు తొలి రోజే సంతకం చేయడం జరిగింది. పేదల కళ్ళల్లో ఆనందం వెల్లి విరుస్తుంది. అన్నా క్యాంటీన్ భవనాలను ఆక్రమించుకున్న వైసీపీ మూకలు తక్షణమే కాంటీన్లను ఖాళీ చేయాలి. పేదలకు అందుబాటులో తేవడానికి క్యాంటీన్ భవనాలను తక్షణమే ఖాళీ చేయాలి. లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయి అని తెలుగుదేశం పార్టీగా హెచ్చరిస్తున్నాం అన్నారు. అదేవిధంగా పలువురు వైసిపి నాయకులు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ప్రజలు తిరస్కరించినప్పటికీ నామినేటెడ్ పదవుల్లో కొనసాగుతున్నారు. ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 48, తేదీ 7-6-24 ద్వారా తక్షణం నామినేటెడ్ పదవికి రాజీనామా చేయించాలని జీవో విడుదల చేసినప్పటికీ కూడా పదవులను అంటి పెట్టుకొని ఉన్నారు తక్షణమే రాజీనామా చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టిడిపి కార్యదర్శి మధు యాదవ్, బాలకృష్ణ నాయుడు, బాబు నాయుడు ,రామచంద్రయ్య, భరత్ పాల్గొన్నారు.

## శివయ్య సేవలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి స్వామి దేవస్థానానికి గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారికి దేవస్థానం ఏఈవో సతీష్ మల్లి స్వాగతం పలికి శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీమృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణని కుటుంబ సభ్యులను దేవస్థానం అధికారులు శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏ.ఈఓ సతీష్ మల్లి. టెంపుల్ పి.ఆర్.ఓ నాగభూషణ్ నాయక్, రవి,శ్రీనాథ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరి యాదవ్ టెంపుల్ సూపరెండెంట్, సిఎస్ఓ నాగభూషణం యాదవ్ ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సుగుణమ్మకు టీడీపీ నేతల అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి విజయానికి కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ను టిడిపి నేతలు అభినందనలు తెలిపారు. ఈ మేరకు సోమవారం తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఊట్ల సురేందర్ నాయుడు సుగుణమ్మ ను ఆమె నివాసంలో స్వీట్స్ అందజేసి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో 44 వార్డ్ వార్డ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శంకరణ్, మునిరత్నం నాయుడు, వార్డు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముస్లింలకు మజ్జిగ పంపిణీ

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ముస్లింలకు పవిత్రమైన పండుగ బక్రీద్ పండగ ఈ సందర్భంగా మిఠాయిలు, మజ్జిగ మంచినీళ్ల మండల టీడిపి నాయకులు కార్యకర్తలు పంపిణీ చేశారు. సోమవారం పట్టణంలోని ఈద్గా దర్గా వద్ద ఎమ్మెల్యే బొజ్జలు సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చంద్రారెడ్డి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా పుష్ప నాదం సుబ్రహ్మణ్యం రెడ్డి నాగేశ్వరరావు కన్నన్ రెడ్డి కొరియర్ రవి, ఒడ్డిమిట్ట కిరణ్ శివయ్య నాయుడు ఈనాడు నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ మంత్రి



**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరుని తెలంగాణ నీటి పారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల ఉత్తమ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ నా సతీమణి జన్మదినం పురస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నామని తెలిపారు. నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నా శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరు రాష్ట్రాల మధ్య మంచి సంబంధాలు ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు. రాజకీయ, ఇతర వ్యవహారాల్లో చట్టం తనపని తాను చేసుకుంటూ వెళ్తుందని స్పష్టం చేశారు.

## శ్రీ కొండమల్లీ శ్వర స్వామికి విశేష పూజలు

వెదురుకుప్పం, మేజర్ న్యూస్: మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ కొండ మల్లీశ్వర స్వామికి భక్తులు విశేష పూజలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పంచముఖ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## ప్రాచీన కళలకు పూర్వ వైభవం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** శ్రీరామ భక్త హనుమాన్ను పురస్కారాలు పురస్కరించుకొని సంప్రధాయ కళల పరిరక్షణా సంస్థ అధ్యక్షులు మడవళి చిరంజీవి కార్యదర్శి పెంజేటితిప్పక్కవారి ఆధ్వర్యంలో 116 మందికి వివిధ రంగలలో సేవలందించిన ఫౌరాణిక జానపద భక్తి సామజిక స్వచ్ఛంద వైద్య విధ్య కులవృత్తుల కార్మిక కర్షక జన జీవనసేవలోమమేక మైనవారిసేవలనుగుర్తించి పేరు పేరున ధుశ్శాలవులనుకప్పిసత్కరించి పురస్కారాలు అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మనోజ్ కుమార్ చంద్రన్న సుకన్య మల్లిక గ్రామస్తులు భక్తులు ప్రజలు పాల్గొని ప్రాచీనకళలకు పూర్వ వైభవం తేవాలని యోగ గురు నందగోపాల్ తెలిపారు. వచ్చిన వారం దరికీ భోజనంవసతులు కల్పించిన పెంట గ్రామంలో నివాసం ఉంటున్న ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మహాభాగ్యం పొందిన సేవాకార్యకర్త మధుమోహన్ రావ్ తెలిపారు.

## ఎమ్మెల్యే బొజ్జలకు సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం18వ వార్డు తెలుగుదేశం కార్యకర్తలు 52 బూత్ ఏజెంట్లు. జయరామ్ రావు వీధి యూత్ సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజక వర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని ముస్లింలు ఘనంగా సత్కరించి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.



## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని వీరపల్లి పంచాయతీ కెలవాతి గ్రామానికి చెందిన యుగంధర్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తాగుడు అలవాటు ఉన్న యుగంధర్ తాగిన మైకంలో భూమి వ్యవహారంగా గొడవపడి ఇంట్లో బెడ్ రూమ్‌లోకి వెళ్ళి చీరతో ఫ్యాన్‌కి ఉరి వేసుకున్నాడని, వెంటనే ఇంట్లో వాళ్ళు గమనించి పలమనేరు ఆసుపత్రికి వెళ్ళగా డాక్టర్లు పరిశీలించి చనిపోయారని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మండల పోలీసులు తెలిపారు.



# సముద్రపు ముఖ ద్వారాల పూడికతీతకు కృషి

### - మాజీ ఎమ్మెల్యే ప్రసాద్ రావు

**వాకాడు మేజర్‌న్యూస్:** కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో గతంలో ఆగిన పనులన్నీ శరవేగంగా పూర్తిచేసే విధంగా తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. సోమవారం వాకాడులోని ఇరిగేషన్ అతిథి గృహంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో నారా చంద్రబాబు నాయకత్వం, కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంతో అభివృద్ధి చెందుతాయని అన్నారు. తాను, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌తో కలిసివాకాడు మండలంలోని తీర ప్రాంత గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. సునీల్ కుమార్ కలిసి తాను చేయవలసిన పనులు కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి తీర ప్రాంత గ్రామాలలో వైల్డ్ లైఫ్ యాక్ట్ ను తొలగించే విధంగా చర్యలు తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సముద్రంలోని అవుట్ బోటు మోటార్ బోట్లో కొండూరు పాలెం నుండి తూపిలి పాలెం వరకు వెళ్లి సముద్రం ముఖ ద్వారలని కూటమి నాయకులతో వెలగపల్లి వరప్రసాద్ రావు పరిశీలించారు, ఈ సమావేశంలో గూడూరు బిజెపి సీనియర్ నాయకుడు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, నాయకులు సన్నా రెడ్డి విజయశేఖర్ రెడ్డి, చిట్టమూరు మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు వంకా రమణయ్య, బిజెపి నాయకుడు పామంజి కృష్ణయ్య, రవి నాయుడు,సురేష్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



## మొక్కు తీర్చుకునేందుకు తిరుమలకు ఊట్లవంక గ్రామస్తులు

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గెలుపొందడంతో ఊట్ల వంక గ్రామస్తులు తిరుమల కు వెళ్లి మొక్కులు తీర్చుకునేందుకు సోమవారం బయలుదేరారు. పాకాల మండలం, దామలచెరువు పంచాయతీ, ఊట్లవంక గ్రామస్తులు శనివారం తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. ఎమ్మెల్యేగా పులివర్తి నాని గెలుపొందింతే కాలినడకన తిరుమల శ్రీవారిని దర్శించుకుంటామని గ్రామస్తులు మొక్కుకున్నారు. వారి కోర్కెలు నెరవేరడంతో సుమారు 70 మందికి పైగా వారి గ్రామం నుండి పాదయాత్రగా చంద్రగిరి మండలం, శ్రీనివాసమంగాపురంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని వారికి భోజన, వసతి ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే సతీమణి పులివర్తి సుధారెడ్డి వారిని కలిసి సాదరంగా స్వాగతం పలికారు. వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఉదయం శ్రీవారిమెట్టు నడక మార్గం ద్వారా అందరూ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోనున్నారు.



## ఎస్ఆర్ పురంలో వరుస చోరీలు

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని గ్రామపంచాయతీలో ప్రజల సౌకర్యార్థం తాగు నీరు మోటార్ వైర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు వరుసుగా చోరీలు చేస్తున్నారు. గతంలో ములూరు, పిల్లారి కుప్పం, పద్మాపురం, పుల్లూరు, ముద్దుకుప్పం, నేడు 49 కొత్తపల్లి మిట్ట మోటర్ విద్యుత్ తీగలను రాత్రి అయితే చాలు దొంగలు వైర్ కట్ చేసుకుని వెళ్ళిపోతున్నారు. పోలీసులకు గతంలో పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని స్థానిక సర్పంచులు అధికారులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళలో నిఘా వైఫల్యంతోనే వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజాప్రతినిల ఆరోపిస్తున్నారు. సంబంధిత విషయంపై 49 కొత్తపల్లి మిట్ట సర్పంచ్ డివి డిల్లయ్య గత వారం ముందు చోరీకి మోటర్ వైర్ గురివడంతో ఆదివారం అరవై వేలు వెచ్చించి కొత్త వైర్లును ఏర్పాటు చేయగా ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేయడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇకనైనా రాత్రివేళ నిఘా పెంచి దొంగతనాల చేసే వారి ఆట కట్టించాలని ప్రజలు కోరుతున్నారు.





## మంత్రి సత్యకుమార్‌కు సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ వైద్య విద్య, ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్‌ని ఘనంగా స్వాగతం పలికిన కోలా ఆనంద్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, విద్య ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన వై. సత్య కుమార్ యాదవ్‌ని కోలా ఆనంద్ పార్టీ నాయకులు, కార్యకర్తలుతో శ్రీకాళహస్తి దేవస్థానం శేషవస్త్రంతో తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఘనంగా సన్మానించి, స్వామీ అమ్మవార్ల చిత్రపటాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరం మంత్రితో పాటు కోలా ఆనంద్ తిరుపతి రుయా ఆస్పత్రిని విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

## ఏపీసీపీఎస్‌ఈఏ కమిటీ ఎన్నిక

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగు గంగ కాలనీలోని గెస్ట్ హౌస్ లో ఏపీసీపీఎస్‌ఈఏ (ఆంధ్ర ప్రదేశ్ కంట్రీ బ్యాటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్) తిరుపతి జిల్లా కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టి శ్రీనాథ్ ఎన్నికల అధికారి సమక్షంలో ఎన్నిక జరపటం జరిగింది. ఏపీ సీపీఎస్‌ఈఏ తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా రేగంటి దేవానంద, టీచర్, ప్రధాన కార్యదర్శిగా పివి సుబ్బారెడ్డి. ఆర్థిక కార్యదర్శి రెడ్డి రాణి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది అలాగే మహిళా విభాగం మహిళ అధ్యక్షురాలుగా సి మంజుల. కార్యదర్శిగా జి భారతి. ఆర్థిక కార్యదర్శిగా పి ఇందిరలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ముందుగా నూతనంగా ఎన్ని కాబడిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ అత్యధిక మెజారిటీతో గెలుపొందిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అభినందనలు తెలుపుతూ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు భారంగా ఉన్న ఈ సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ పాత పెన్షన్ విధానం విధానాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే గత ప్రభుత్వం ఏర్పరిచిన జిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన కార్యవర్గ సభ్యులు గౌరవ అధ్యక్షులు యువ కిషోర్, గౌరవ సలహాదారు ఎస్ భాష, సహాధ్యక్షులు చంగల్ రాయలు, ఉపాధ్యక్షులుగా బాలచందర్, లక్ష్మీపతి, విశ్వనాథ్, సరిత, అదనపు కార్యదర్శిగా వెంకటయ్య, సహాయ కార్యదర్శులుగా సాయి లక్ష్మి, రాకేష్ బాబు, పరంధామయ్య, సుధాకర్, ట్రెజరర్ గా రెడ్డి రాణి, వర్కింగ్ ప్రెసిడెంట్గా మునస్వామి, రాష్ట్ర కౌన్సిలర్లుగా అల్లూరయ్య, సలీం, విజయలక్ష్మి, ఈశ్వరయ్య, టి .శ్రీనాథ్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



## బ్రాహ్మణ భవనానికి స్థలం కేటాయించాలి

**- మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మకు బ్రాహ్మణులు వినతి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో బ్రాహ్మణులు తమ కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన ప్రత్యేక భవనం కోసం స్థలం కేటాయించి ఆదుకోవాలని బ్రాహ్మణ సమాజ నేతలు బీమాస్ బాలాజీ, ఎం కృష్ణమూర్తి కోరారు. ఈ మేరకు ఎన్నికలలో ఘన విజయం సాధించిన నేపథ్యంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మను వారి నివాసంలో కలిసి శాలువులతో ఘనంగా సత్కరించి అభినందించారు. వీరి వినతి పట్ల స్పందించిన సుగుణమ్మ బ్రాహ్మణ సమాజం ఆకాంక్ష పట్ల సుముకుత వ్యక్తం చేశారు. సత్కరించిన వారిలో బ్రాహ్మణ సమాజం, సొసైటీ ప్రతినిధులు సివి మోహన్రావు, డాక్టర్ రాధా, వెంకటరమణ, సూర్య ప్రకాష్, ఈవి రమణ, శ్రీనివాసరావు ఉన్నారు.

## ఎమ్మెల్యే థామస్‌కు అపూర్వ స్వాగతం



ఎమ్మెల్యే థామస్‌ను సత్కరిస్తున్న తెలుగు యువత

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు శాసనసభ్యులుగా ఎన్నికై మొదటగా వెదురు కుప్పంకు శాసనసభ్యులు హోదాలో డాక్టర్ వి ఎం థామస్ రావడంతో తెలుగు యువత భారీ స్థాయిలో అపూర్వ స్వాగతం పలికింది. మండల కేంద్రమైన వెదురుకుప్పంలో శ్రీ చైతన్య కన్సల్టెంట్ అధినేత కామసాని చైతన్య రెడ్డి, గంటా వారి పల్లి తెలుగు యువత బండి విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో ఎమ్మెల్యే థామస్‌ను సత్కరించారు. థామస్ వెంటే మేమంతా అంటూ నినాదాలు చేశారు. మీరు చూపిన ఆదరాభిమానాలను ఎన్నటికీ మరువలేనిదని ఎమ్మెల్యే థామస్ అన్నారు. మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి యువత ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే థామస్‌ను సత్కరించారు.

## ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకుంటున్నారు. ఊరేగింపుగా ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కుప్పం మున్సిపాలిటీలో టీడీపీ నాయకులు ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకునని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కుప్పం పట్టణ పరిధిలో బక్రీద్ పర్వదిన వేడుకలు టీడీపీ ముస్లిం మైనారిటీ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఉదయం ఊరేగింపుగా మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం టీడీపీ ఇన్చార్జ్ పి. ఎస్. మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, గోపినాథ్, దళిత నాయకులు కన్నన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, కొత్త పేట యువ నాయకులు అప్పు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ముస్లింలు సోమవారం బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ముస్లిం కార్యాలయం ముస్లింలు పెద్ద చిన్న తేడా లేకుండా నూతన దుస్తులు ధరించి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు జరుపుకున్న కార్వేటినగరం మండలం ముస్లింలు నమాజ్ చేసుకుని ఒకరి నొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడిపించడం కోసం, నమ్మిన సింద్ధాంతాల కోసం కన్నప్రేమను సైతం బలిచ్చేందుకు సిద్ధమైన అజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతిని స్ఫూర్తిగా తీసుకుని సాటివారి కష్టాలను సామాజికంగా పంచుకుం టున్న అందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాహ్ వద్ద ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇమామ్ సాహెబ్, మౌసన్ సాహెబ్, మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** త్యాగం ఆచారం కలబోసిన మిశ్రమమే బక్రీద్ అంటూ ముస్లిం పెద్దలు ప్రార్థనలు చేశారు సోమవారం బక్రీద్‌ను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు చౌడేపల్లి పట్టణంలోని రెండు మసీదుల నుంచి ముస్లింలు ర్యాలీగా చెడుగుట్టపల్లి మార్గంలోని ఈద్గా వద్దకు వెళ్లి మత పెద్దల సమక్షంలో విశేష ప్రార్థనలు చేశారు అదేవిధంగా దాదేపల్లి ఖాన్సాబ్ మిట్ట బిల్లేరు చింతమాకులపల్లి లద్దిగం కోటూరు తదితర ప్రాంతాల్లోని ముస్లింలు ఆయా గ్రామాలకు సమీపంలోని ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అందరూ సోదర భావంతో ఆ లింగనం చేసుకొని సహపంక్తి భోజనాలు చేశారు.

## ఘనంగా ముగిసిన మాతమ్మ జాతర

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండలంలోని కొల్లాగుంట పంచాయతీ ఆది అరుంధతి వాడ గ్రామంలో మాతమ్మ జాతర సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి అమ్మవారిని ప్రత్యేక అలంకరించి పురవీధుల ఊరేగించి గ్రామం హద్దుల్లో ప్రతిష్టించి. జాతర సందర్భంగా మహిళలు అమ్మవారికి పొంగల్‌లో పెట్టి నైవేద్యం సమర్పించి, విచిత్ర వేషధారణతో నిర్వహించారు. ఆ గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే వి.ఎం థామస్ సోదరుడు నీది, రాష్ట్ర రైతు కారునిలో కార్యదర్శి మాదిరాజు జనార్ధన్ రాజు, బి సి సెల్ అధ్యక్షులు రవి యాదవ్, మాజీ డి ఎల్ డి ఏ చైర్మన్ తిరుమల నాథ్,హరి, టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు ప్రముఖ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిందేపల్లి రోడ్డు సమస్య పరిష్కరించండి

**- జనసేన పార్టీనేతలకు చిందేపల్లి గ్రామస్థుల విన్నపం**




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** చిందేపల్లి రోడ్డు సమస్యను పరిష్కరించాలని చిందేపల్లి గ్రామస్తులు జనసేన పార్టీ నాయకురాలు కొత్త వినిత చంద్ర బాబుని సోమవారం కలిసి విన్నవించారు. శ్రీకాళహస్తి మండలం చిందేపల్లి గ్రామస్థులు సోమవారం శ్రీకాళహస్తి పట్టణం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇంఛార్జి వినుత కోటాని కలిసి వారి గ్రామంకి వెళ్ళే రోడ్డు సమస్యను పరిష్కరించమని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి వారి గ్రామానికి వెళ్ళే రోడ్డు పునఃప్రారంభం చెయ్యాలని కోరడం జరిగింది. ఈసీయల్ ఫ్యాక్టరీ వారు గత సంవత్సరం చిందేపల్లి రోడ్డును అక్రమంగా ఆక్రమించుకుని 75 సంవత్సరాలుగా గ్రామానికి వెళున్న రోడ్డును మూసి వేయించారు. రోడ్డు సమస్య కోసం ప్రాణాలు సైతం లెక్క చెయ్యకుండా ఆమరణ నిరాహారదీక్ష చేసి పోరాడిన జనసేన ఇంఛార్జి వినుత కోటా. వారి కుటుంబ సభ్యుల పైన గ్రామ స్తుల పైన కేసులు పెట్టి వినుత భర్త కోటా చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి జైలుకి కూడా పంపారు. గత ప్రభుత్వంలో అధికారులు, అప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే ఫ్యాక్టరీ యాజమాన్యంతో కుమ్మక్కై గ్రామస్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. చిందేపల్లి గ్రామ రోడ్డు సమస్యను తమ సొంత సమస్యగా భావించి త్వరిత గతిన పరిష్కారం అయ్యేలా చేస్తామని ప్రజలకి వినుత హామీ ఇచ్చారు. ఈ సమస్య కోసం పోరాడినందుకు గత సంవత్సరం జూన్ 16 వతేదీ తన భర్త కోటా చంద్ర బాబుని అరెస్టు చేసి జైలుకు పంపారని, ఇప్పటికీ తన తల్లితో పాటు, గ్రామస్థులు ప్రతి శుక్రవారం పోలీస్ స్టేషన్ కి వెళ్లి సంతకం పెడుతున్నారని ప్రజలకి గుర్తు చేశారు. అక్రమంగా ప్రజల రోడ్డు ను మూసి వేసిన ఈసీయల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై ఉదంతం వెనక ఉన్న అధికారుల పై చర్యలు తీసుకునేలా చేస్తామని తెలిపారు. తమ గ్రామం కోసం ప్రాణాలకు సైతం లెక్క చెయ్యకుండా పోరాడిన విషయం ఎప్పటికీ గ్రామస్థులు ఋణపడి ఉంటామని, రాక్షస ప్రభుత్వం పోయి, ప్రజా ప్రభుత్వం వచ్చినందుకు గ్రామస్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. గతంలో పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చిన మేరకు చిందేపల్లికి ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వచ్చేలా చేసి అక్రమంగా మూసి వేసిన రోడ్డు మళ్లీ తెరిపించేలా ఖచ్చితంగా చేస్తామని మొదటి సమస్యగా చిందేపల్లి రోడ్డు సమస్యను తీసుకుని పరిష్కరిస్తామని గ్రామస్థులకు వినుత కోటా హామీ ఇచ్చారు.



## విద్యార్థుల సౌకర్యార్థం బస్సు ఏర్పాటు

**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల బస్సు ఆటోను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. వాహన పూజా చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు మల్లెమాల మురళీరెడ్డి మాట్లాడుతూ గూడూరు పట్టణ, చుట్టుపక్కల ఉన్న గ్రామాల విద్యార్థులకు రవాణా సౌకర్యంకు బస్సు, ఆటో ఏర్పాటు చేయడమైనదనీ పేర్కొన్నారు. పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం అయినవి అన్నారు . పాఠశాలలో ప్రత్యేకతలు ఇంగ్లీష్ మీడియంతో పాటు యోగ, కంప్యూటర్, వేదిక్ మ్యాథమెటిక్స్, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నైతిక ఆధ్యాత్మిక విలువలు, ఎన్. ఈ.పి 2020పాఠ్య ప్రణాళిక బోధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగులేటి వెంకట సుబ్బారావు, సోమిశెట్టి లక్ష్మీనరసింహ స్వామి, సమితి అధ్యక్షులు వంగా ప్రసాద్ రెడ్డి, సహ కారదర్శి మయూరి శ్యామ్ యాదవ్ కోశాధికారి వాకాటి రామ మోహన్, కమిటీ సభ్యులు. వెంకట రమణయ్య, సనత్ కుమార్ రెడ్డి, ప్రవీణ్ కృష్ణ, విశ్వేశ్వర రావు, ప్రధానాచార్యులు రంగనాయకులు మాతాజీలు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలకి జన సైనికుల పాదయాత్ర



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** పట్టణంలోని కొనేటిమిట్టకు చెందిన జనసైనికుడు కొణిదెల సురేష్ కుమార్ పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలిస్తే తిరుమల పాదయాత్రగా వచ్చి వెంకటేశ్వర స్వామి ని దర్శించుకుంటాను అని గత సంవత్సరం మొ క్కున్నారు. 2024 ఎన్నికలో పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి గెలిచిన సందర్భంగా నేడు కొనేటి మిట్టలో కోదండరామంజనేయ స్వామి దేవస్థానం నుండి పాద యాత్రగా తిరుమలకి బయలుదేరారు. సురేష్‌ని జనసేన నాయకుడు పేటేటి చంద్రనీల్ శాలువా, పూల మాలతో సత్కరించ అభినందిం చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు నాయీమ్, రాజా శేఖర్, సాయి కార్తీక్, హర్ష, రాజా, లక్ష్మీ నారాయణ, మహేష్, సాయి పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** బక్రీద్ సందర్భంగా గూడూరు పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు బక్రీదు విశిష్టతను తెలియజేశారు. ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పెద్దల సమాధుల వద్దకు వెళ్లి వారిని స్మరించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఘనంగా ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ చైర్మన్ డా ఎన్. సునీల్ రాజ్ జన్మదిన వేడుకలు కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని కళాశాలలో పరిశోధన, సాంకేతికత ఆవిష్కరణల ద్వారా 'పరిశ్రమకు సిద్ధంగా ఉన్న' యువతను సృష్టించడం, వారు తమ కోర్సులు పూర్తి చేసిన తర్వాత ఉపాధి పొందగలగే విదంగా విద్యార్థులను తీర్చి దిద్దుతున్నామన్నారు. డా ఎన్. సునీల్‌రాజ్ తన జన్మదినాన్ని పునస్కరించుకొని విద్యార్థులతో కలసి కేక్‌ను కట్ చేశారు. అనంతరం బి.సి.ఎన్. విద్యాసంస్థలో పనిచేయు చున్న బోధన, బోధనేతర సిబ్బంది ఆయ నను గజ మాలతో సత్కరించారు. ఈ సందర్బంగా సంస్థను గొప్పగా తీర్చిదిద్ద డంలో పాలు పంచుకున్న అంకిత భావం గల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది మరియు సంస్థలోని ఉద్యోగులందరిని అభినందించారు. ఎన్.సునీల్ రాజ్ జన్మదినోత్సవాన్ని పునస్కరించుకొని కుప్పం నియోజకవర్గంలోని సుమారు 30 ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను నగదు బహుమతితో డా ఎన్.సునీల్ రాజ్, బిసిఎన్.విద్యాసంస్థల చైర్మన్ బి.సి నాగరాజ్ సత్కరించారు. అలాగే కుప్పంలో రోడ్డుప్రక్కన నిరంతరం ఎండలో వ్యాపారం చేయుచున్న చిరు వ్యాపారులకు సూర్య కిరణాల నుండి రక్షణ కల్పించడానికి లయన్స్ క్లబ్ జోనల్ చైర్మెన్ డా మహేష్, లయన్స్ క్లబ్ సభ్యులతో కలసి డా . సునీల్ రాజ్ గొడుగులు ప్రదానం చేశారు. ఈ కార్యక్ర మంలో బిసిఎన్ విద్యాసంస్థల చైర్మన్ బిసి నాగరాజ్, సీఈఓ ఎన్. సాగర్ రాజ్ కళాశాల ప్రిన్సిపాల్డా. ఎస్.సుధాకర బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా .ఎస్.భాస్కరన్, ఆర్ డి డైరెక్టర్ డా .జి.ఎన్. కోదండరామయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అన్న క్యాంటీన్ల పునః ప్రారంభం

**చిత్తూరులో ప్రారంభమైన అన్న క్యాంటీన్**

**మాట నిలబెట్టుకున్న ఏపీ సీఎంకు కృతజ్ఞతలు తెలియజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎందరో పేద వాళ్ల కడుపు నింపిన అన్నా క్యాంటీన్లు పునః ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి చంద్ర బాబు అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు ఆయన సంతకం చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు శాసనసభ్యులు గుర జాల జగన్మోహన్ నేతృత్వంలో అన్నక్యాంటీన్ ప్రారంభించారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మహానాయకుడు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడన్నారు. చిత్తూరు పార్లమెంటుసభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల ప్రభుత్వం టీడీపీ అని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్ఫూర్తితో నిరుపేద అన్నార్తులకు ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చిన పేదల పెన్నిధి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుని కొనియాడారు. అయితే 2019 లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్ల ఏర్పాటును జీర్ణించుకోలేక వాటికి అడ్డుకట్టు వేసి, పేదవాడి కడుపు కోతకు గురైందని ప్రసాదరావు తెలిపారు.

2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు మళ్లీ అన్న క్యాంటీన్లను ప్రారంభించి, పేదల ఆకలి తీరుస్తామని ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడ్డారని గుర్తు చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో అన్నా క్యాంటీన్‌లను పునః ప్రారంభిస్తున్నారని తెలిపారు. రూ.5లకే పట్టెడు అన్నం అందిస్తున్నామన్నారు. చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలనకు ఇదో నిదర్శనం అన్నారు. చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకున్న రాష్ట్ర ప్రజలు ఆయనకే పట్టం కట్టారని, ఇది ప్రజా విజయమని, ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పాలన చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు తన కర్తవ్యాన్ని ప్రారంభించారని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పేర్కొన్నారు.

# వైభవంగా పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు

**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామివారు పద్మసరోవరంలో తెప్పపై విహరించి భక్తులను దర్శనమిస్తూ అనుగ్రహించారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, నిర్వహించారు. మధ్యాహ్నం 2.30 నుండి 4 గంటల వరకు శ్రీకృష్ణస్వామివారి ముఖ మండపంలో శ్రీకృష్ణస్వామివారికి వేడుకగా అభిషేకం నిర్వహించారు. ఇందులోభాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 6.30 గంటలకు స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను పద్మపుష్కరిణి వద్దకు వేంచేపు చేశారు. సాయంత్రం 6.30నుండి రాత్రి 7.30 గంటల వరకు తెప్పోత్సవం వైభవంగా జరిగింది. అనంతరం శ్రీ కృష్ణ స్వామి ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శేషగిరి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు సుభాష్, గణేష్, ఇతర ఆధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# టీటీడీలోని విభాగాలపై ఈఓ సమీక్ష

**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ ఈఓ శ్యామలరావు సోమవారం అన్ని విభాగాధిపతులతో సమగ్రంగా సమీక్షించారు. టీటీడీ ఉన్నతాధికారులతో ఈవో సమీక్షా సమావేశం నిర్వహించారు. టీటీడీ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఈవో మాట్లాడుతూ శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, సంతృప్తి చెందేలా సేవలు అందించాలన్నారు. దర్శనం, వసతి, నాణ్యమైన అన్నప్రసాదాలు, పారిశుధ్యం, ఇతర సౌకర్యాలను అత్యున్నతంగా అందించడం మనందరి బాధ్యత అన్నారు. ఆదివారం తన తనిఖీలో పరిశీలించినప్పుడు, భక్తుల నుండి అందిన అభిప్రాయాలు, వారి అంచనాలను చేరుకోవడానికి మనమందరం ఇంకా కృషి చేయాల్సిన అవసరం ఉందని అని ఈఓ అధికారులకు పిలుపునిచ్చారు. ప్రతి విభాగంలో చెక్ లిస్ట్, టైమ్‌లైన్, ఫీడ్‌బ్యాక్ యంత్రాంగం ఏర్పాటు చేయడంతో పాటు, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌లను సిద్ధం చేయాలని ఆయన జేఈవోను ఆదేశించారు. దర్శనం, ఆన్‌లైన్ కోటా విడుదల, ఆలయానికి సంబంధించి సేవా టిక్కెట్లు, రిసెప్షన్ విభాగంలో వసతి విధానాలు, ఇంజనీరింగ్ పనులపై సంబంధిత అధికారులతో ఈఓ సుదీర్ఘంగా సమీక్షించారు. అంతకు మునుపు టిటిడి ఈవో ముళ్ళకుంట ప్రాంతంలోని వసతి గృహాలు, లడ్డు కౌంటర్లను తణిఖీచేసి భక్తుల నుండి అభిప్రాయాలను తెలుసుకున్నారు.





# గ్రేవ్ కేసుల పురోగతిపై ఎస్పీ సమీక్ష

**అరెస్ట్ పెండింగ్ వివరాలను ఆరా తీసి, పెండింగ్‌కు గల కారణాలను తెలుసుకొని మెలకువలను వివరించి, త్వరగా అరెస్టు చేయాలని ఆదేశాలు**

**కేసులను నిష్పక్షపాతంగా, నిక్కచ్చిగా దర్యాప్తు చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని ఆదేశాలు**

**జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు**




**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** స్థానిక కమాండ్ కంట్రోల్ రూమ్ సమా వేశ హాల్ నందు జిల్లాలో సోమవారం రోజున జరిగిన గ్రేవ్ కేసుల పురోగతిపై జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని సబ్ డివిజన్‌లలో పెండింగ్ ఉన్న గ్రేవ్ కేసుల గురించి సమీక్ష చేశారు. వాటికి సంబంధించి నేర పరిశోధన పక డ్బందీగా చేయాలని, తద్వారా ఖచ్చితమైన ఆధారాలు లభిస్తాయని, చార్జి షీటు దాఖలు చేసి, నేర నిరూపణ వచ్చే విధంగా కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు.గ్రేవ్ కేసులపై సదరు దర్యాప్తు అధికారులతో సమీక్షించి, అరెస్టు పెండింగ్ వివరాలను ఆరా తీసి, పెండింగ్‌కు గల కారణాలను తెలుసుకొని, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మెలకువలను వివరించి, త్వరగా అరెస్టు చేయాలని ఆదేశాలు ఇచ్చారు.దర్యాప్తులో అలసత్వం వహించిన అవకతవకలకు పాల్పడిన శాఖాపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కేసులను నిష్పక్షపాతంగా నిక్కచ్చిగా దర్యాప్తు చేసి త్వరగా చార్జిషీటును దాఖలు చేయాలని జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, కులశేఖర్ శాంతి భద్రతలు, డిఎస్పీలు వెంకటాద్రి ఎస్బి, రవి మనోహరాచారి తిరుపతి, రవి కుమార్ చంద్రగిరి ఇంచార్జ్, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# అభివృద్ధే ఎన్డీఏ లక్ష్యం : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కక్షపూరిత రాజకీయాలు మా ధ్యేయం కాదని, ప్రజా సంక్షేమం అభివృద్ధి అజెండాగా ఎన్డీఏ ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు. పెద్దకాపు లేవుట్ సమస్యను టిడిపి 11వ డివిజన్ ఇన్చార్జీ కంకణాల రజనీ కాంత్ నాయుడు, ఈతమాకుల హేమంత్ కుమార్, బిజేపి రాష్ట్ర అధికారప్రతినిధి సామంచి శ్రీనివాస్, టిడిపి క్లస్టర్ ఇన్చార్జ్ పులుగోరు మురళీలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పెద్దకాపు లేవుట్ ను తిరుమల బైపాస్ రోడ్డును కలిపే సర్వీస్ రోడ్డు ప్రాంతాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరిష, స్థానిక కార్పోరేటర్ ప్రవళికా రెడ్డి, ఎస్ఈ మోహన్‌లతో కలిసి పరిశీలించారు. స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణానికి తక్షణ భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరణి మీడియాతో మాట్లాడుతూ స్థానిక ప్రజలు తెలుగు దేశం పార్టీకి ఓట్లేశారని మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కక్ష కట్టి పెద్దకాపు లేవుట్ కు సర్వీస్ రోడ్డు వేయకుండా అడ్డుకున్నారన్నారు. కల్వర్ట్‌లు పూర్తి చేయకుండా స్థానికులను, వ్యాపారవర్గాలను కరుణాకర్ రెడ్డి ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. తన మాట వినని వారు, లంచం ఇవ్వని వాళ్ళపై కక్షతీర్చుకోవడం కరుణాకర్ రెడ్డి నైజం అని ఆయన విమర్శించారు. 22ఏలో పెద్దకాపు లేవుట్ ను చేర్చి ప్రజలను గత ప్రభుత్వం ఇబ్బందుల పాలుజేసిందని ఆయన చెప్పారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడుల దృష్టికి 22ఏ సమస్య తీసుకెళ్ళి పెద్దకాపు లేవుట్ వాసుల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కక్షపూరిత రాజకీయలు తిరుపతిలో ఇకపై చెల్లవని అభివృద్ధే ఎన్డీఏ అజెండా అని ఆయన చెప్పారు. తక్షణం స్పందించి భూమి పూజ చేపట్టిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టిడిపి ముఖ్య నేతలను క్లస్టర్ ఇంచార్జ్ కంకణం రజినీకాంత్ నాయుడు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీప్రసాద్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాద్, మబ్బుదేవనారాయణ రెడ్డి, జెబి శ్రీనివాస్, పొలకల మల్లిఖార్జున్, నవీన్ కుమార్ రెడ్డి, రాజా రెడ్డి, వూకా విజయ్ కుమార్, దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డి, మాజీ కౌన్సిలర్ యాలమూరి శ్రీనివాసుల రెడ్డి, చినబాబు, మహేష్ యాదవ్, భరణి యాదవ్, హేమంత్ కుమార్, సింగంశెట్టి సుబ్బరాయులు, గాలి పవన్ చౌదరి, మన్నె శ్రీనివాసులు, నెలవాయి మురళీ కృష్ణ, సానె రామకృష్ణ, నగర అధ్యక్షుడు వట్టికుంట శంకర్నారాయణ, మైనర్ మహేష్ యాదవ్, మునీకృష్ణ రాయల్, గంధం బాబు, దిన రాయల్, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, మునస్వామి రాజేష్ ఆచారి, బాబ్జి మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.





జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# భూకబ్జా కోరు కార్పొరేటర్ వెంకటేశ్వర్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి అధికారంలో తను ఆడింది ఆట పాడింది పాటగా ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ భూకబ్జాలకు పాల్పడి దోచుకున్న దుర్మార్గపు కార్పొరేటర్ రామ స్వామి వెంకటేశ్వర్లు అని టిడిపి నాయకులు శరత్ రాయల్ ఆరోపించారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు ఆక్రమించుకుని దోచుకున్న స్థల కబ్జాల వివరాలను మీడియాకు వెల్లడించారు. 23వ వార్డు కార్పొరేటర్‌గా రామస్వామి వెంకటే శ్వర్లు వ్యవహరిస్తూ ఆ వార్డులోని గత టిడిపి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బలిజల భవనానికి కేటాయించిన 120 అంకణాలను ఆక్రమిం చుకుని 50 యంకనాలలో ఇల్లు నిర్మాణం



చేపట్టారన్నారు. అలాగే బాలాజీ కాలనీలోని మరో మూడు ప్రాంతాలలో స్థలాలను కబ్జా చేసి దోచుకున్నాడని ఆరోపించారు. ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రామ స్వామి వెంకటేశ్వర్లు దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. ఆయనకు అండగా 29వ వార్డు కార్పొరేటర్ ఆదిలక్ష్మి కుమారుడు మోహన్ దందాలకు పాల్పడు తూ వసూళ్లు చేసుకుని దోచుకున్నారన్నారు. 2019లో ఆదిత్య అపార్ట్మెంట్లో ఉన్న సమయంలో అప్పుల పాలై ఉన్న అపార్ట్మెంట్ను అమ్మేసి అక్కడి నుంచి పారిపోయారని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే కంటే ఎక్కువగా దోచుకు న్న వ్యక్తి రామస్వామి వెంకటేశ్వర్లు అన్నారు. ఎవరైనా ఆయనకు అడ్డు పడితే వారిపై కక్షపూరితంగా కేసు లు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం ఆయ న దినచర్య అన్నారు. ఇప్పటికైనా అధికారు లు స్పందించి ఆయన దోచుకున్న ప్రభుత్వ స్థలంతో పాటు ఇతర స్థలాలపై విచారణ చేపట్టి చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. ఒక సెటిల్మెంట్లో ఆనంద్ బిల్డర్ ఆయన కబ్జా చేసిన స్థలాల్లో ఇల్లు నిర్మించి ఇచ్చారన్నారు. ఈ సమావేశం లో గోవర్ధన్ రాయల్, దిలీప్ రాయల్, తరుణ్ రాయల్, సతీష్ రాయల్, పాల్గొన్నారు.

## బక్రీద్ వేడుకల్లో తెలుగుదేశం నేతలు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** బక్రీద్ వేడుకల సందర్భంగా సోమవారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల, జగన్మోహన్ చెన్నకేశవులు పలువురు మండల నాయకులు మండలంలోని గుర్రాల మెట్ట గ్రామంలో మసీదులో ప్రార్థన నిర్వహించి భారీ కేక్ ను కట్ చేశారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్య నాయుడు. చెన్నకేశవులు నాయుడు. సింగల్ విండో మాజీ డైరెక్టర్ పెద్ద బాబు పాల్గొన్నారు. సందర్భంగా చెన్నకేశవులు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అభివృద్ధి లక్ష్యంగా పని చేయడమే ముఖ్యమంత్రి నైజం అన్నారు. నేడు బక్రీద్ సందర్భంగా ప్రతి ఒక్కరూ అన్ని కులాల వారితో కలిసిమెలిసి జీవితం సాగించినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఈ సందర్భంగా గుర్రాల మెట్ట గ్రామంలో బాబు సాహెబ్, ఇంతియాజ్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు వందమందికి నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి, ముత్తు శంకర్ చౌదరి, మధు తదితరులు బక్రీద్ వేడుకల్లో పాల్గొన్నారు.



ముస్లింలకు కేక్ పంచి పెడుతున్న చెన్నకేశవులు నాయుడు

## ఆరని శ్రీనివాసులకు ఘన సన్మానం



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** అన్నా రామచంద్ర యాదవ్ అన్నా అనిత సమక్షంలో తిరుపతి నగర నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మేళా తాళాలతో నాద నిరాజనంతో తిరుపతి ఎమ్మెల్యే శ్రీ ఆరని శ్రీనివాసులు నిఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ఆవుల పాటి బుచ్చిబాబు, సిబ్యాల సుధాకర్ రాధా దేవి, అవిలాల మునికృష్ణ కమల్ రాము, వెంకీ తాతారావు, మధు, చంద్ర, నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కులు తీర్చుకున్న తెలుగుదేశం నాయకులు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** శ్రీవారికి తల నీలాల సమర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు.తిరుమలకు మహా పాద యాత్రలో భాగంగా మూడవరోజు సుమారు50 మంది భక్తులు తిరుమల చేరుకుని స్వామివారికి తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. చంద్రబాబు నాయుడుని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించినందుకు స్వామివారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి హేమాద్రి నాయుడు మాట్లాడుతూ రాక్షస పాలనకు అంతం పలకాలి, చంద్రబాబునాయుడు పరిపాలన రావాలని ఆ కలియుగ వెంకటేశ్వర దేవుని ప్రార్థించి తన కోరికలను ఆలకించి నెరవేర్చినందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు తలనీ లాలు సమర్పించి జరిగింది. ఈ కార్యక్రమంలో గోళ్ళ హేమాద్రి నాయుడు, వేలూరు పార్థసా రథి నాయుడు, జగదీశ్వర్ నాయుడు, ప్రకాష్ నాయుడు,నవీన్ బాబు, దినకర్, రజినీకాంత్, మునిరాజు నాయుడు, హేమచంద్ర నాయుడు, విజయ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



తలనీలాలను సమర్పిస్తున్న తెలుగుదేశం తమ్ముళ్లు

## విశ్వేశ్వర స్వామి ఆలయంలో పరమశివుడికి అభిషేకం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి పరిధిలోని చిన్న కొండ మారి సమీపంలో గల అగ్రహారం మెట్టపై వెలసిన విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమ వారం విశేష పూజలు నిర్వహించారు అభిషేక ప్రియుడు పరమశివుడికి ఉదయాన్నే ప్రధానార్చగల ఆధ్వర్యంలో అభిషేక అలంకరణ చేశారు ఈ ప్రాంతం నుంచే కాకుం డా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహించారు ఆలయ నిర్మాణ దాత మనోహర్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు స్వామివారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు నిత్యం పూజలు జరిగే ఆలయానికి భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని మనోహర్ కోరారు.

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యేకి ఘన సన్మానం



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి శ్రీకాళహస్తి తెలుగుదేశం శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని వారి స్వగృహంలో బిజెపి తిరుపతి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి వారి శేష వస్త్రం, శ్రీవారి పాదుకల ప్రతిమను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాత్రి వేళల్లో స్థానిక ఇరిగేషన్ గ్రౌండ్, ఆర్ అండ్ బి కార్యాలయ ఆవరణలో కొందరు ఆకతాయిలు నిత్యం మద్యం సేవిస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఆకతాయిలపై ఒకటి, రెండు సార్లు కేసు నమోదు చేసి మూడవసారి రౌడీషీట్ తెరవాల్సి ఉంటుందని ఎస్ఐ హెచ్చరించారు.

## చిలకమర్తికి ఘన నివాళి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తెలుగు సాహిత్యం అభివృద్ధికి, తెలుగు నాట ఆధునిక భావాల వికాసానికి పట్టుకొమ్మలైన మహామహులలో చిలకమర్తి లక్ష్మీనరసింహారావు ఒకరని రాయలసీమ రంగస్థలి ఛైర్మెన్ గూండాల గోపినాథ్ రెడ్డి చిగోరా ఆధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపకులు చిత్రపు హనుమంతరావు అన్నారు. చిలకమర్తి లక్ష్మీనరసింహారావు వర్ధంతి సందర్భంగా సోమవారం చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలి ఛైర్మెన్ గూండాల గోపినాథ్ రెడ్డి, చిగోరా ఆధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపకులు చిత్రపు హనుమంతరావు మాట్లాడుతూ చిలకమర్తి కవి, రచయిత, నాటక కర్త, పాత్రికేయుడు, సంఘ సంస్కరణవాది, విద్యావేత్త అని కొనియాడారు. ఇరవైరెండేళ్ళ వయస్సప్పుడు ఆయన రచించిన గయోపాఖ్యానం అనే నాటకం ప్రతులు లక్షకి పైబడి అమ్ముడుపోవటమనేది తెలుగు సాహిత్య చరిత్రలో కనీ, వినీ, ఎరగని విషయమని చెప్పారు. ఆయన స్వీయచరిత్ర ఈ గ్రంథం. ఈ పుస్తకంలోని విషయాలను ఇటీవల కాలంలో కూడా ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్యాంశంగా పెట్టారు. తెలుగులో కందుకూరి వీరేశలింగం తర్వాత స్వీయ చరిత్రను రాసినవారు ఈయనే అని చెప్పవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో చిగోరా ఆధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపకులు చిత్రపు హనుమంతరావు, రాయలసీమ రంగస్థలం ఛైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, శేషగిరిరావు, భాగవతులు జయలక్ష్మి, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, లీల, పాల్గొన్నారు.



## నేను బడికి పోతా' కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గ్రామాలలో ఐదేళ్లు నిండిన బడి ఈడు పిల్లలను నూటికి నూరు శాతం బడిలో చేర్పించటానికి ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులందరూ ప్రత్యేక కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారులు విజయ్ కుమార్ మనోజ్ కుమార్ అన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు పంపిణీ చేయాల్సిన మిగిలిన పుస్తకాలు విద్యావనరుల కేంద్రానికి సరఫరా అయిందని అన్నారు. పుస్తకాలు పంపిణీ చేయనున్నామన్నారు. ఎంపీపీ స్కూల్స్ ఐదవ తరగతి, ఎంపీయూపీ స్కూల్స్ ఎనిమిదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్పించటానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. గ్రామాలలో పాఠశాలల పరిధిలో డ్రాపవుట్స్, స్కూల్లో అసలు చేరని పిల్లలను గుర్తించి బడిలో చేర్పించటానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు 'నేను బడికి పోతా' కార్యక్రమ విజయవంతానికి చిత్తశుద్ధితో కృషిచే యాలన్నారు. ఉపాధ్యాయులు గ్రామాలలో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులకు నమ్మకం కల్గించటంతో వారికి అందించే ఉచిత పుస్తకాలు, స్టూడెంట్ కిట్, అలాగే మధ్యాహ్న భో జన పథకాలతో పాటు వివిధ ప్రోత్సాహకాలను వివరించాలన్నారు. 'నేను బడికి పోతా' కార్య క్రమాన్ని స్థానికుల సహకారంతో విజయవంతం చేయటానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదే శాలు ఇచ్చామన్నారు. నారాయణవనం బాలికలు, పాలమంగళం ఉన్నత పాఠశాలల్లో హైస్కూల్ ప్లస్ కింద ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు జరుగుతోందని అన్నారు. పది పాసైన విద్యార్థులను హైస్కూల్ ప్లస్ పాఠశాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.

## రాజీనామా పత్రాలను ఈవోకు సమర్పించిన పాలకమండలి సభ్యులు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి గ్రామ దేవతగా విరాజిల్లుతున్న మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పాలకమండలి సోమవారం తమ పదవులకు రాజీనామాలు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పాలకమండలి ఏర్పాటు కావడంతో, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ పరాజయం చెందిన విషయం తెలిసిందె. దీంతో చంద్రగిరి మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పాలకమండలి సమావేశం ఆలయ కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో గత పాలకమండలి ఏర్పాటు నుంచి జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం, విరాళాల సేకరణ ఆలయ పాలకమండలి చూపిన చొరవపై అందరిని ఛైర్మన్ అభినందించారు. మనకు అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాలకమండలి రాజీనామా చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాజీనామా పత్రాలను ఆలయ కార్య నిర్వహణ అధికారి రామకృష్ణారెడ్డికి సమర్పించారు.



తమ రాజీనామాలను ఆమోదించేలాగా చర్యలు తీసుకోవాలని ఈవోను పాలకమండలి ఛైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులను ఛైర్మన్‌ను ఘనంగా సన్మానించారు.